# సూర్య

www.suryaa.com

చిత్తూరు | తిరుపతి

బుధవారం | 03 ఏప్రిల్ 2024 | పేజీలు 11


శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా

## కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం





**తిరుమల, మేజర్‌న్యూస్**

తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో ఏప్రిల్ 9వ తేది ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఇవాళ కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు ఆలయ అర్చకులు. మంగళవారం ఉదయం ఆలయశుద్ధి కార్యక్రమాన్ని అర్చకులు ఆగమోక్తంగా నిర్వహించారు. ఆలయంలోని ఆనందనిలయం మొదలుకొని బంగారువాకిలి వరకు, శ్రీవారి ఆలయం లోపల ఉప దేవాలయాలు, ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుభ్రం చేశారు. ఈ సమయంలో స్వామివారి మూలవిరాట్టును వస్త్రంతో పూర్తిగా కప్పి వేసారు. శుద్ధి పూర్తి అయిన అనంతరం నామకోపు, శ్రీ చూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేసారు. అనంతరం స్వామివారి

మిగతా 2లో

వైసీపీ అరాచకాలపై

## పోరాటానికి సిద్ధం కావాలి

**పవన్ కళ్యాణ్ వైసీపీతో యుద్ధం చేస్తున్నారు... ఈ యుద్ధంలో జనసైనికులు ఐక్యతతో పోరాడాలి**

**జనసైనికులు ఆత్మీయ సమావేశంలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి అరణి శ్రీనివాసులు**



ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న అరణి శ్రీనివాసులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్**

రాష్ట్రంలో అరాచక పాలన సృష్టిస్తూ ప్రజలను ఇబ్బందికి గురిచేస్తున్న వైసిపిపై పోరాడేందుకు జనసైనికులు సుప్రీం కావలసిన సమయం ఆసన్నమైందని టిడిపి జనసేన బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి అరణి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. మంగళవారం తిరుపతి నియోజకవర్గ పరిధిలోని జన సైనికులు ఆత్మీయ సమావేశం నగర అధ్యక్షుడు రాజారెడ్డి ఆధ్వర్యంలో ఓ ప్రైవేట్ హెూటల్లో నిర్వహించారు. ఈ ఆత్మీయ సమావేశానికి నియోజకవర్గ పరిధిలోని 50 డివిజన్లో జనసేన అధ్యక్ష కార్యదర్శులు హాజరయ్యారు.

మిగతా 2లో

తిరుపతి సిటీని రాష్ట్రంలోనే

## నెంబర్ వన్‌గా అభివృద్ధి చేస్తాను

**మొబైల్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ ఆత్మీయ సమావేశంలో వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి అభినయ్ రెడ్డి**



ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే అభ్యర్థి అభినయ్ రెడ్డి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్**

మీ అదరి సహకారంతో తిరుపతి సిటీని రాష్ట్రంలోనే నెంబర్ వన్ సిటీగా తీర్చిదిద్దుతానని డిప్యూటీ మేయర్, ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం ఓ ప్రైవేటు హెూటల్లో తిరుపతి మొబైల్ షాప్ లో ఓనర్స్, వర్కర్స్ అసోసియేషన్ ఆత్మీయ సమావేశం ఆ డివిజన్ కార్పొరేటర్ తాజిన్ వంశీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అభినయ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా తిరుపతిని అభివృద్ధి పథంలో తీసుకుపోతుందన్నారు. అంతకు నిదర్శనం గతంలో ఉన్న రోడ్లు ఇప్పుడు ఎలా ఉన్నాయో రోడ్లు మీరందరూ చూశారన్నారు

మిగతా 2లో

## ఏర్పాట్లన్నీ పక్కాగా ఉండాలి

**జిల్లా ఎన్నికల అధికారి డా.జి.లక్ష్మీశ**




అధికారులకు సూచనలు ఇస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా

## పింఛన్ల పంపిణీ చేపట్టండి

**జిల్లా కలెక్టర్ ఎస్.షణ్మోహన్**



చిత్తూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్

జిల్లాలో ఈ నెల 3 వ తేదీ నుండి గ్రామ,వార్డు సచివాలయాల ద్వారా పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్.షణ్మోహన్ ఆదేశించారు. మంగళవారం జిల్లాలో సామాజిక పెన్షన్‌ల పంపిణీ పై ఎంపిడిఓలు,

మిగతా 2లో

పోలింగ్ కేంద్రాలలో

## వసతులు త్వరగా ఏర్పాట్లు చేయండి

**ఎన్నికల అధికారి కార్పొరేషన్ కమిషనర్ అదితిసింగ్**



అధికారులకు సూచనలు ఇస్తున్న కమిషనర్ అదితిసింగ్

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్**

నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు అవసరమైన అన్ని మౌళిక వసతుల ఏర్పాట్లు త్వరగా చేయాలని నియోజకవర్గ ఎన్నికల అధికారి కార్పొరేషన్ కమిషనర్ అదితిసింగ్ అధికారులను ఆదేశించారు .పోలింగ్ కేంద్రాల్లో చేపట్టాల్సిన ఏర్పాట్లపై మంగళవారం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో ఇంజినీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు.

మిగతా 2లో

## చంద్రగిరిలో అంతా సిద్ధం.. మేమంతా సిద్ధం..!

**ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రాకకై భారీ ఏర్పాట్లు... జాతీయ రహదారిపై తోరణాలతో అందంగా ముస్తాబు**

**ఏర్పాట్లను పర్యవేక్షించిన ఎమ్మెల్యే చెవిరెడ్డి, తుడా ఛైర్మన్ మోహిత్ రెడ్డి**



తండ్రి చెవిరెడ్డితో చర్చిస్తున్న తుడా ఛైర్మన్ మోహిత్ రెడ్డి

**చంద్రగిరి, మేజర్ న్యూస్**

'సంక్షేమ సారథి, జననేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చేరింది. బుధవారం పుంగనూరు నియోజకవర్గం నుంచి చంద్రగిరి నియోజకవర్గంలోకి వస్తున్నందున పాకాల మండలం పదిపుట్లబైలు నుంచి దామలచెరువు వరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తోరణాలు, భారీ ఆర్చిలు, ఫ్లెక్సీలతో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. జగనన్న రాకకై జరుగుతున్న ఏర్పాట్లను ఎమ్మెల్యే చెవిరెడ్డి, తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిలు పర్యవేక్షణ చేస్తూ ఎక్కడికక్కడ సూచనలు అందించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రాకతో చంద్రగిరి నియోజకవర్గం పరిధిలోని దామలచెరువు, పదిపుట్లబైలు ప్రాంతాల్లో జాతీయ రహదారికి ఇరువైపులా ఏర్పాటు చేసిన భారీ ఫ్లెక్సీలు, పార్టీ జెండాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అలాగే పూతలపట్టు బహిరంగ సభ ముగిసిన తర్వాత తిరిగి నాయుడు పేటకు వెళ్లే బస్సు యాత్రలో

మిగతా 2లో



మొదటిపేజీతరువాయి....

### వైసీపీ అరాచకాలపై

## పోరాటానికి సిద్ధం కావాలి

ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీపై యుద్ధం చేస్తున్నారు. ఈ యుద్ధంలో జనసైనికులు ఐక్యతతో పోరాడాలన్నారు. వైసిపి ఎమ్మెల్యే భూమన 25 వేల దొంగ ఓట్లు చేర్చారని, డివిజన్లు వారిగా దొ ంగ ఓట్లను అడ్డుకునేందుకు జనసైనికులు సిద్ధంగా ఉండాలని కోరారు. జనసైనికులకు అండగా 24 గంటలు అందుబాటులో ఉంటూ వారిపై ఈగ వాలనివ్వకుండా చూసుకునే బాధ్యత తన జనని తెలియజేశారు. అరాచక పాలన నాయకుడైన జగన్ ను ఓడించేందుకు చంద్రబాబును మోడీతో పవన్ కళ్యాణ్ కలిపారన్నారు. ఈ కలయికతో కేంద్రం రాష్ట్రంలో అధికారం చేపట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తిరుపతిలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు కేంద్ర బలగాలు పెద్ద సంఖ్యలో మోహరిస్తారన్నారు. జన సైనికులకు చిన్న ఇబ్బంది వచ్చిన పూర్తి బాధ్యత నాదేనని జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌కి చెప్తానన్నారు. అభిప్రాయ బేధాలను వీడి కలిసికట్టుగా ఎన్నికల్లో పనిచేసి పిఠాపురం తర్వాత తిరుపతిలో జనసేన కు మెజార్టీ వచ్చేలా జనసేన కులు చూడాలన్నారు. అసాంఘిక కార్యక లాపాలకు నిలయంగా తిరుపతిని ఎమ్మెల్యే మార్చేశారన్నారు. ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ని ఓడించి తిరుపతిని ప్రశాంత నగరంగా మార్చుతానని స్పష్టం చేశారు. ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ ఇంట్లో తండ్రి మాట జవ దాటినట్లే పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మాట కూడా జవదాటకూడదని, ఆయన సిద్ధాంతాలకు కట్టుబడి మనందరం కలిసి పని చేయాలని సూచించారు. అన్ని విధాలుగా ఆలోచించే పవన్ కళ్యాణ్ తిరుపతి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆరణి శ్రీనివాసులును ప్రకటించారన్నారు. కడిగిన ముత్యమైన ఆరణి శ్రీనివాసులును గెలిపించుకుని పవన్ కు గిఫ్ట్ ఇవ్వాలన్నారు. డివిజన్‌లో ప్రతి సైనికుడు గాజు గ్లాసు గుర్తును ప్రతి ఇంటికి తీసుకెళ్ళి ప్రచారం చేయాలన్నారు. ప్రచారంలో టిడిపి, బిజెపి,జన సైనికులు కలుపుకు పోవాలన్నారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు పాల్గొన్నారు.

## శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

మూలవిరాట్టుకు కప్పిన వస్త్రాన్ని తొలగించి ప్రత్యేక పూజ, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కారణంగా అష్టదళ పాదపద్మారాధన సేవను టీటీడీ రద్దు చేసింది. సాధారణంగా సంవత్సరంలో నాలుగుసార్లు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు మంగళవారం ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.

## చంద్రగిరిలో అంతా సిద్ధం.. మేమంతా సిద్ధం..!

గాదంకి టోల్ ప్లాజా, చంద్రగిరి, వేదాంతపురం, తిరుచానూరు కూడళ్లలో జనం నిలబడేందుకు వీలుగా తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.

చంద్రగిరి నియోజకవర్గం తరపున జగనన్నకు స్వాగతం పలికేందుకు పదిపుట్లబైలు, దామలచెరువు ప్రాంతాల్లో జనం పెద్ద ఎత్తున గుమికూడే అవకాశం ఉన్నందున ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ఆయా ప్రాంతాల్లో పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయించారు. జాతీయ రహదారి పక్కలో ఖాళీ స్థలాలను గుర్తించి ఆ ప్రాంతాల్లో వాహనాలు పార్క్ చేసుకునేలా చర్యలు తీసుకున్నారు.

## సైకిల్ వీడి.. ఫ్యాన్ చెంతకు..

### వైఎస్ఆర్సీపీలోకి కొనసాగుతున్న వలసలు

### ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సమక్షంలో టీడీపీ నేతలు చేరిక

### పార్టీ కండువాలు కప్పి స్వాగతించిన తుడా ఛైర్మెన్, ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గంలో పలువురు నాయకులు, కార్యకర్తలు సైకిల్ వీడి.. ఫ్యాన్ చెంతకు చేరుతున్నారు. మంగళవారం ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సమక్షంలో రామచంద్రపురం మండలం రావిళ్ళవారి పల్లి పంచాయతీ పరిధిలోని బ్రాహ్మణ కాల్వ ఆది ఆరుంధతి వాడకు చెందిన 10 కుటుంబాలు వైఎస్ఆర్సీపీ కండువాలు కప్పుకున్నారు. తుమ్మలగుంట నివాసం వద్ద వీరికి తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కండువాలు కప్పి స్వాగతం పలికారు. ఏ సమస్య వచ్చినా అండగా ఉంటామని, మీ ప్రాంత మరింత అభివృద్ధికి కృషి చేస్తామని ఎమ్మెల్యే, తుడా ఛైర్మెన్ హామీ ఇచ్చారు. బ్రాహ్మణకాల్వ ఆది ఆరుందతి వాడ నుంచి వైఎస్ఆర్సీపీలో చేరిన వారిలో గోవిందయ్య, ఎన్.సుబ్రహ్మణ్యం, ఎన్. బాబు, పి. వెంకటేష్, ఎ.అశోక్, సి.నాగరాజు, జి. బాబు, జి. అఖిల్, జి.లోకేష్, కె.వెంకటేష్, కె.చిన్న రాయుడు తదితరులు ఉన్నారు. పార్టీ పట్ల, మా పట్ల ఎంతో నమ్మకంతో వైఎస్సార్సీపీలో చేరిన ప్రతి ఒక్కరికీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు వైఎస్ఆర్సీపీ కి ఓటు వేసి తనను అఖండ మెజారిటీతో గెలిపించాలని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కోరారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. కరోనా కాలంలో పత్తా కనిపించని టీడీపీ నాయకుడు ఎన్నికలు సమయంలో అది చేస్తాం, ఇది చేస్తామని చెప్పే ఊకదంపుడు మాటలను ప్రజలు నమ్మే పరిస్థితి లేద న్నారు. సొంత పార్టీ కార్యకర్తలను పట్టించుకున్న పాపాన పోలేదు. అలాంటిది ప్రజలకు ఈ మాత్రం మేలు చేస్తాడు. కరోనా సమయంలో ప్రజల పక్షాన నిలిచి ప్రాణాలను సైతం పణంగా పెట్టిన ఎమ్మెల్యే కు నే దుడు చంద్రగురి ప్రజలు అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. అందుకే మేము కూడా సైకిల్ ను వీడి ఫ్యాన్ చెంతకు చేరామన్నారు. సంక్షేమ అభివృద్ధి పథకాల ద్వారా సుపరిపాలన అందిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వంపై ప్రజల్లో మరింత ఆదరణ పెరిగిందన్నారు. సచివాలయం కన్వీనర్ నరేష్ ఆధ్వర్యంలో టీడీపీ నేతలు వైఎస్ఆర్సీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ మండల నాయకులు బానుకుమార్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎళ్లేపల్లి వెంకటేష్ , వైస్ ఎంపీపీ భాస్కర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి వద్దకే ఫెన్షన్లు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలి

### చిత్తూరు టీడీపీ, జన సేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి గురజాల జగన్ మోహన్



**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్.** సామాజిక పెన్షన్ దారులకు ఇ ంటి వద్దకే పెన్షన్లు అందించేలా చర్యలు చేపట్టాలని చిత్తూరు టీడీపీ, జన సేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి గురజాల జగన్ మో హన్ నగర పాలక సంస్థ కమీషనర్ అరుణను కోరారు. ఈ మేరకు మంగళవారం నగరం లోని స్థానిక నగరపాలక సంస్థ లోని కమీషనర్ ను ఛాంబర్ నందు కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతు పింఛన్ల పంపి ణీకి ఈసీ ఎలాంటి ఆంక్షలూ విధించలేదని, వేసవి ఎండల్లో వృద్ధులు, వికలాంగులు ఇతరులు ఇబ్బందిపడకుండా చూసే బాధ్యత ప్రభుత్వానిదే అని, సచివాలయ సిబ్బంది, ఇతర ఉద్యో గుల ద్వారా నేరుగా ప్రతి లబ్దిదారు ఇంటి గడప వద్దకే వెళ్లి పింఛన్లను ఇవ్వాలని, ఏ ఒక్క లబ్దిదారుడూ ఇబ్బందిపడకుండా చూడాలని కమిషనర్ను అభ్యర్థించడం జరిగిందన్నారు. మజి మేయర్ కటారి హేమలత, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కాజూరు బాలాజీ, బిజెపి జిల్లా ప్రధాన కార్య దర్శి అట్లూరి శ్రీనివాసులు ఇతర బిజెపి టిడిపి నాయ కులు పాల్గొన్నారు.

## తిరుపతి సిటీని రాష్ట్రంలోనే నెంబర్ వన్‌గా అభివృద్ధి చేస్తాను

. నగరంలో ట్రాఫిక్ కష్టాలు తో నరకయాతన అనుభవిస్తున్న ప్రజలకు కార్పొరేషన్ ద్వారా రోడ్లను విస్తరణ చేసి ప్రజలకు విముక్తి కలిగించామన్నారు. వేల కోట్ల రూపాయలతో 20 మాస్టర్ ప్లాన్ రోడ్లు, ఫ్రీ లెఫ్టులు, స్లీప్‌వే రోడ్లు, కూడళ్ల సుందరీకరణలో భాగంగా పచ్చదనం పెంచడంతో పాటు ఆధ్యాత్మిక, స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలు ఏర్పాటు చేశామని తెలిపారు. నగరానికే ప్రత్యేక శోభ తీసుకొచ్చేలా శ్రీనివాస సేతు నిర్మించి ప్రజలకు అంకితం ఇచ్చామని, దీంతో తిరుపతి రూపురేఖలు పూర్తిగా మారని చెప్పారు. అలాగే భవిష్యత్తులో మరో 14 మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మించి, నగరంలో నేరం అనే మాట వినపడకుండా 4వేల సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. నిరుద్యోగులకుశెట్టిపల్లిలో ఐటీ కంపెనీలు తీసుకొచ్చి మన పిల్లలకు ఇక్కడే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. నగరాన్ని మరింత అభివృద్ధి చేయాలంటే మీ అందరి మద్దతు అవసరమని, రాబోయే ఎన్నికల్లో మీ అమూల్యమైన కానీ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో తిరుపతి మొబైల్ షాప్ ఓనర్స్ వర్కర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా ఫెన్షన్లు పంపిణీ చేపట్టండి

తహశీల్దార్ లతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్.షణ్మోహన్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ఉన్న నేపథ్యంలో ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా పింఛన్ల పంపిణీ చేయాలని, నగదు డ్రా చేసేందుకు సచివాలయ కార్యదర్శులకు అనుమతి ఇవ్వాలని తహశీల్దార్ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పెన్షన్ ల పంపిణీ ఈ నెల 3 వ తేదీ నుండి 6 వ తేదీలోపు పూర్తి చేయాలని, ఈ ప్రక్రియ కు ఎంపీడీవోలు సచివాలయ సిబ్బందిని ఎంపిక చేసి ఆదేశాలు జారీ చేయాలని అన్నారు. సచివాలయ సిబ్బంది బుధవారం ఉదయం బ్యాంకులకు వెళ్లి నగదు తీసుకువచ్చి కౌంటర్ లు ఏర్పాటు చేసి పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ డిఆర్ఓ, డిఆర్డిఎ పిడి, మెప్మా పీడీ, డిపిఓ, డి ఎల్ డి ఓ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాలని అన్నారు. పింఛన్ల కోసం సచివాలయాలకు రాలేని వారికి 6వ తేదీ ఇంటి వద్దనే పంపిణీ చేయాలని అన్నారు. మొత్తం ఈ కార్యక్రమం జిల్లాలో నాలుగు రోజుల్లో పూర్తి చేయాలని అన్నారు. పింఛన్ల పంపిణీకి సంబంధించి ప్రారంభించే సమయానికి ముందుగానే టామ్ టామ్ వేసి తెలియజేయాలని అన్నారు.

పింఛన్ల పంపిణీ కార్యక్రమం కు అనుసరిం చాల్సిన పద్ధతులను సరిచూసుకోవాలని ఆధార్ కార్డు, పింఛన్ కార్డు, ఓటిపి ల ద్వారా కూడా పంపిణీ చేయవచ్చునని అన్నా రు. పింఛన్ల పంపిణీ కార్యక్రమం అయిన తర్వాత సాయంత్రం ఉన్న నగదు ఇతర వివరాలను గ్రామ సచివాలయ కార్యదర్శులకు సమర్పించాలని వారు ఆన్లైన్ ద్వారా ఎంపీడీవోలకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి క్షేత్రస్థాయిలో ఎటువంటి ఇబ్బంది రాకుండా కంట్రోల్ రూమ్ పర్యవేక్షణ ఉంటుందని ఏదైనా సమస్యలు ఉంటే కంట్రోల్ రూమ్ ద్వారా పరిష్కరించుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పుల్లయ్య, డి ఆర్ డి ఎ పి డి తులసి, డిపిఓ లక్ష్మి, డి యల్ డి వో రవికుమార్ తదితరులు పాల్గొన్నారు

మొదటిపేజీతరువాయి....

## పోలింగ్ కేంద్రాలలో వసతులు త్వరగా ఏర్పాట్లు చేయండి

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో ఓటర్లు వచ్చి ఓటు వెళ్ళే విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో గాలి, వెలుతురు బాగా వచ్చేలా చూడాలని అన్నారు. ఫ్యాన్లు, విద్యుత్ దీపాలు ఉండేలా చూడాలని, త్రాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం ఉండేలా చూడాలన్నారు. అలాగే అన్ని పోలింగ్ కేంద్రాల్లోకి వృద్దులు, వికలాంగులు వెళ్లేందుకు ర్యాంప్ ఏర్పాటు చేయాలని, అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు పక్కగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మునిసిపల్ ఇంజినీర్లు చంద్రశేఖర్, వెంకట్రామి రెడ్డి, డి.ఈ.లు విజయకుమార్ రెడ్డి, సంజయ్ కుమార్, మహేష్, తేజస్విని, రాజు, శ్రావణి ఉన్నారు.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ఫ్లాగ్ మార్చ్



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్...** ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలనే ఉద్దేశంతో అలిపిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో కేంద్ర సాయుధ బలగాల అలిపిరి పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల్లో నేపథ్యంలో జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ ఆదేశాల మేరకు మంగళవారం ఈస్ట్ సబ్ డివిజన్ అలిపిరి పోలీస్ స్టేషన్ పరిధిలో సిఐ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఉప్పరపాలెం, శెట్టిపల్లి గ్రామాల పరిధిలోని సమస్యత్మక పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓటర్లను చైతన్యవంతులు చేస్తూ ఓటర్లందరూ తమ ఓటు హక్కును నిర్భయంగా ఉపయోగిం చుకోవాలని కేంద్ర సాయిధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ చేపట్టారు. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా, ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగి ంచుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అలిపిరి ఎస్సైలు, పోలీస్ స్టేషన్ సిబ్బంది, బిఎస్ఎఫ్ బలగాలు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా నేటి నుంచే పెన్షన్లు అందజేయాలి

### టిడిపి జిల్లా అధ్యక్షులు సిఆర్ రాజన్

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్.** జిల్లా వ్యాప్తంగా ఉన్న వృద్ధాప్య, వితంతు, అంగవైకల్య పెన్షన్లను నేటి నుంచి అందచేయాలని టిడిపి జిల్లా అధ్యక్షులు సిఆర్ రాజన్ కోరారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం ఆవరణలో మీడియాతో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న పెన్షన్ దారులకు అందరికీ సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటి వద్దకే పెన్షన్ అందజేయాలని జిల్లా కలెక్టర్లు కోరడం జరిగిందని తెలిపారు. వైకాపా ప్రభుత్వం తమ అనుచరులుగా ఉన్న కాంట్రాక్టర్లకు 1500 కోట్ల రూపాయలను అందజేయడం ద్వారానే సకాలంలో పెన్షన్లు అందజేయ లేకపోయారని, పెన్షన్ అందించే బాధ్యత అధికారంలో ఉన్న వైకాపా ప్రభుత్వానికి చెందినది కానీ వారు తేదేపా నాయకులు పై అసత్య ప్రచారం చేస్తున్నారనొలిపారు. ఈ కార్యక్రమ ంలోమాజీ ఎమ్మెల్సీ దొరబాబు , రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర కుమార్, , జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, పాల్గొన్నారు.



## సచివాలయం సిబ్బందిచే పింఛన్లు పంపిణీ చేయాలి-టిడిపి



వినతి పత్రం అందిస్తున్న తెలుగు తమ్ముళ్లు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** అవ్వ తాతలకు మరియు వివిధ రకాల పింఛన్లను సచివాలయం సిబ్బందిచే పంపిణీ చేయాలని వెదురుకుప్పం తెలుగుదేశం పార్టీ నాయకులు ఎంపీడీవోకు వినతి పత్రం అందించారు. మంగళవారం వెదురుకుప్పం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవోకు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు లోకనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ గురుసాల కిషన్, క్లస్టర్ ఇంచార్జ్ మోహన్ మురళి, నరసింహ యాదవ్, చంగల్ రాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నగర కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా నరేష్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నగర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా కలిగిరి నరేష్ నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం నగర కాంగ్రెస్ అధ్యక్షులు యర్లపల్లి గోపి నియామక పత్రాన్ని అందజేశారు. కలిగిరి నరేష్ కాంగ్రెస్ పార్టీకి అందించిన సేవలను గుర్తించి తిరుపతి నగర అధికార ప్రతినిధిగా అవకాశం కల్పించిందన్నారు. ఈ సందర్భంగా కలికిరి నరేష్ మాట్లాడుతూ తనకు తిరుపతి నగర అధికార ప్రతినిధిగా ఆకాశం కల్పించిన మాజీ కేంద్ర మంత్రి చింతా మోహన్, రాష్ట్ర మీడియా చైర్మన్ తులసి రెడ్డి, నగర అధ్యక్షులు యర్లపల్లి గోపికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా అధ్యక్షులు పటేల్ అబ్దుల్ మజీద్, జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ భాను ప్రకాష్, ఎన్ ఎస్‌యుఐ తిరుపతి అధ్యక్షులు షేక్ జావేద్, యువ జన కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేష్‌గౌడ్, మైనారిటీ అధ్యక్షులు ముబారక్ భాషా షేక్ పాల్గొన్నారు



ధృవీకరణ పత్రాన్ని అందచేస్తున్న దృశ్యం

# శంకర్ రెడ్డి ఆశయ సాధనకు జనసేనను గెలిపించండి

### ఉమ్మడి జనసేన బిజెపి టిడిపి ఎమ్మెల్యే అభ్యరి అరణి శ్రీనివాసులు



మాట్లాడుతున్న అరణి శ్రీనివాసులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** మాజీ మున్సిపల్ చైర్మన్ కందటి శంకర్ రెడ్డి ఆశయ సాధనకు కోసం జనసేన పార్టీని గెలిపించాలని, ఉమ్మడి జనసేన అభ్యర్థి అరణి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. సోమవారం రాత్రి ఎయిర్ బైపాస్ రోడ్డులోని మిధున్ అపార్ట్మెంట్లో కందాటి సురేష్ రెడ్డి నేతృత్వంలో శంకర్ రెడ్డి అనుచరులతో ఆరణి శ్రీనివాసులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఉమ్మడి జనసేన బిజెపి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు విచ్చేశారు. ఈ సందర్భంగా కం దాటి సురేష్ రెడ్డి, జె డబ్ల్యూ విజయ్ కుమార్ ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శంకర్ రెడ్డి అభిమానులకు, అనుచరులకు జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులను కందాటి సురేష్ రెడ్డి పరిచయం చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ తిరుపతికి కందాటి శంకర్ రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయం, నిరంతరం ప్రజల కోసం ప్రజా సేవ కోసం తపించే వ్యక్తి శంకర్ రెడ్డి అని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఆయన ఎప్పుడుము ఒదు ఉండేవారుఅని చెప్పారు. టిడిపి రాష్ట్ర కార్యద్శిగా 2001 మున్సిపల్ ఎన్నికల్లో కందాటి గెలుపుకు నావంతు కృషి చేశానన్నారు. తిరుపతి అభివృద్ధి పట్ల శంకర్ రెడ్డి కన్న కలలు నిజం కావాలంటే ఆయన అభిమానులు గాజు గ్లాసు గుర్తుకు ఓటేసి గెలించాలని కోరారు. అభిమానులకు అనుచరులకు అన్ని విధాలుగా అండగా ఉంటూ సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. శంకర్ రెడ్డికి అత్యంత ఆత్మీయుడైన ఆరణి శ్రీనివాసులకు రానున్న ఎన్నికల్లో అండగా నిలిచి ఆయన గెలుపుకు కృషి చేయాలని కోరారు. శంకర్ రెడ్డి ఎలా ప్రజల కోసం తప్పించారో అదే తీరులో శ్రీనివాసులు అన్న పయనించి అండగా నిలుస్తారని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థిని ఘనంగా సత్కరించారు. కందాటి మిథిన్ రెడ్డి, జే డబ్ల్యువిజయ్‌కుమార్, సత్యవతి, ఆశాలత, పద్మనాభ రెడ్డి శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

# పింఛన్లు ఇంటి వద్దకే చేర్చాలి

### తెదేపా మండల అధ్యక్షుడు గణపర్తి కిషోర్ నాయుడు.



వినతి పత్రాన్ని అందచేస్తున్న దృశ్యం

**చిట్టమూరు మేజర్ న్యూస్...** పింఛన్ లను లబ్ధిదారుల ఇంటి వద్దకే అందించేలా చర్యలు చేపట్టాలని తెలుగుదేశం పార్టీ చిట్టమూరు మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు కోరారు. మంగళవారం స్థానిక నాయకులతో కలిసి మండల పరిషత్ కార్యాలయం లో ఎంపీడీవో నాగరాజుకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమావళికి లోబడి లబ్ధిదారులకు సచివాలయ అధికారుల ద్వారా నగదును నేరుగా పంపిణీ చేయాలన్నారు. పింఛన్ లబ్ధిదారులు ఇబ్బందులకు గురి కాకుండా ఇంటి వద్దకే చేర్చేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా తిరుపతి పార్లమెంటు రైతు అధ్యక్షులు మారంరెడ్డి జనార్దన్ రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షులు కాపులూరు చెంచు రామయ్య ఆచారి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కంటేపల్లి వెంకట రమణయ్య (దేవుడు) లు పాల్గొన్నారు.

## శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ పుష్కరిణి కుమారగిరిపై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో మం గళవారం ఉదయం ఆలయంలో అభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కేశవరెడ్డి, కమిటీ సభ్యు లు భక్తులు మహిళలు పాల్గొన్నారు.

## గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరం వెలసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద పొంగలు పెట్టి నైవేద్యం సమర్పించారు రాహుకాలం పూజలు కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ పిళ్ళై, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తూర్పు కనుపూరు శ్రీ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతర సారె సమర్పణ

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** తూర్పు కనుపూరు శ్రీ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారు జాతర సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు సారె సమర్పించారు, అనంతరం దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు శ్రీ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారికి సారె సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం శేష వస్త్రం సత్కరించి అమ్మ వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. గిరి ప్రసాద్ గౌ డ్, బాల్ శెట్టి నరసింహులు, ప్రసాద్, సు దీ ర్, సాయి, సునీల్, పాల్గొ న్నారు,



జాతర సారెను అందచేస్తున్న దృశ్యం

## పెన్షన్ ఇంటి వద్దే అందించేలా చర్యలు తీసుకోవాలి టీడీపీ నాయకుల వినతి



ఎంపీడీవోకు వినతిపత్రం అందిస్తున్న టీడీపీ నాయకులు

**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం ఇస్తున్న పెన్షన్‌లను లబ్దిదారుల ఇంటి వద్దకే వెళ్లి సచివాలయ సిబ్బంది ద్వారా పంపిణీ చేయాలని చిత్తూరు టీడీపీ కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్ ఆధ్వర్యంలో చిత్తూరు ఎంపీడీవోకు మంగళవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో నేరుగా నగదును పంపిణీ చేసే కార్యక్రమాల నుండి వాలంటీర్ల వ్యవస్థను తప్పిస్తూ ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. అంతే కాకుండా వారికి ప్రభుత్వం అందించిన సెల్ ఫోన్లు, సిమ్ కార్డులను తక్షణమే స్వాధీనం చేసుకోవాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో పెన్షన్లను సచివాలయ సిబ్బంది ద్వారా పంపిణీ చేయనున్నట్లు ఆదేశాలు ఇచ్చింది. కావున ఆ పెన్షన్లను సచివాలయ సిబ్బంది ద్వారా లబ్దిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు రూరల్ మండల పార్టీ అధ్యక్షులు శశికర్ బాబు, మనోహర్‌నాయుడు, కందస్వామి, సురేష్, బాబు, సహదేవ, ప్రసాద్, మునియప్ప తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి ముస్లిం మైనారిటీలు వినూత్న నిరసన



నిరసన తెలుపుతున్న ముస్లిం మైనార్టీలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి కరోనా వైరస్ సమయంలో తమకు చికెన్ గుడ్లు పంచి పెట్టాను అని గత నాలుగు సంవత్సరాల నుంచి చెప్పిందే చెబుతూ అన్ని వేదికల పైన ఈ విషయాన్ని ప్రస్తావిస్తున్నాడని, దానిని రాజకీయంగా వాడుకుంటున్నారని విసుగు పుట్టి శ్రీకాళహస్తి మైనార్టీ సోదరులు, మహిళలు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదేళ్ల పాలనలో ఒక్కసారి చికెన్, గుడ్లు తప్ప ఇవ్వడం తప్ప మైనారిటీల కోసం పెద్దగా ఏమీ చేయలేదని వారు తెలియజేయడం జరిగింది. అధికారంలో ఉన్నది మీరు శ్రీకాళహస్తి ఎమ్మెల్యేగా సహాయం చెయ్యాల్సిన బాధ్యత మీది, ప్రభుత్వం ద్వారా న్యాయం చెయ్యాల్సింది మీరు అని ఎమ్మెల్యేకి గుర్తు చేశారు , ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సైకిల్ గుర్తుకి ఓటు వేసి బొజ్జల సుధీర్ రెడ్డిని గెలిపించండి

### తెలుగుదేశం మహిళ నేత బొజ్జల రిషితా రెడ్డి



ప్రచారం నిర్వహిస్తున్న బొజ్జల రిషిత రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం, కుక్కల గుంట ఎస్టీ కాలనీ, రెడ్డి గుంట ఎస్టీ కాలనీ, మర్రిమంద గ్రామం, మర్రిమంద ఎస్టీ కాలనీ నందు ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ – జనసేన –బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని, బొజ్జల సుధీర్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని, ప్రతి ఇంటికి వెళ్లి అభ్యర్థించారు. బొజ్జల సుధీర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఇంటింటి ప్రచారానికి కుక్కల గుంట ఎస్టీ కాలనీ, రెడ్డి గుంట ఎస్టీ కాలనీ, మర్రిమంద గ్రామం, మర్రిమంద ఎస్టీ కాలనీ ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో ఏర్పేడు మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మరమ్మత్తులు వెంటనే చేపట్టాలి... కాంట్రాక్టర్లకు హెచ్చరిక

### దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో భక్తుల కోసం ఏర్పాటుచేసిన షెడ్డు కుంగినట్టు తెలిసిన వెంటనే శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పరిశీలించి 24 గంటల్లో మరమ్మత్తులు చేపట్టాలని కాంట్రాక్టర్కు తెలియజేశారు. దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ప్రతిష్టాతంగా పేద భక్తుల సౌకర్యం కోసం విడిద కోసం ఏర్పాటు చేసిన షెడ్డు కుంగిన విషయం పత్రికలో రావడం జరిగింది. వాటిని పరిశీలించడం జరిగింది. వెంటనే కాంట్రాక్టర్లు ఇంజనీరింగ్ శాఖ అధికారులు పిలవడం జరిగింది. వ్యక్తిగతంగా పరిశీలించడం 24 గంటల లోపల మరమ్మత్తులు చేపట్టాలని కాంట్రాక్టర్లకు హెచ్చరించడం జరిగింది. కాంట్రాక్టర్ చెప్పిన విధంగ దాని కింద సిమెంట్ లేయర్లు ఉండదు ఇసుకతోనే ఏర్పాటు చేస్తాం కాబట్టి అక్కడున్న ఎలుకలు పందికుక్కులు కారణంగా ఇసుక తొలగిపోయిందని కాంట్రాక్టు తెలియజేశారు. టెక్నికల్గా ఏ విధంగా అయినా వెంటనే మరమ్మత్తులు చేసి అందుబాటులో తేవలసిందిగా తెలియజేశారు. ఇంక పైన పునరావతం కాకుండా కాంట్రాక్టర్కు ఇంజనీరింగ్ శాఖ అధికారులకు తెలియజేశారు. దేవస్థానం ఇంజనీరింగ్ శాఖ అధికారులు మరియు కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.



షెడ్డును పరిశీలిస్తున్న అంజూరు తారక శ్రీనివాసులు

## 14 మంది వాలంటీర్లు
# మూకుమ్మడి రాజీనామా

**కోట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా కోట మండల పరిధిలోని కొత్తపట్నం సచివాలయంలో 14 మంది వాలంటీర్లు స్వచ్ఛందంగా తమ రాజీనామాలను మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శంకరయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా వాలంటీర్లు మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అనేక సంక్షేమ పథకాలను మా పరిధిలోని 50 ఇళ్లకు కుల, మత, వర్గ, ప్రాంతీయ, పార్టీల కతీతంగా సేవలను అందించామన్నారు. ప్రభుత్వ ఆదేశాలతో కరోనా సమయంలో మా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజలకు సేవ చేసామన్నారు. అలాంటిది ఎలక్షన్ సమయంలో అవ్వ, తాత, వికలాంగులు ,వితంతువులకు పెన్షన్ల ఇచ్చే విషయంలో వాలంటీర్లను తప్పించినందుకు, మా కడుపు కొట్టినందుకు నిరసనగా స్వచ్ఛందంగా రాజీనామాలు చేస్తున్నామన్నారు. టిడిపికి చెందిన వ్యక్తులు కోర్టుకు వెళ్లి వాలంటీర్లను సంఘ విద్రోహశక్తుల్లాగా చిత్రీకరించి అవమానించడం దుర్మార్గమన్నారు. చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ మొదటి నుంచి వాలంటీర్ల మీద విషం చిమ్ముతూనే ఉందన్నారు. టిడిపి నాయకులు వాలంటీర్లను అడుగడుగునా అవమానిస్తున్నారన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మమ్ములను వాలంటీర్లుగా నియమించి 5 వేల రూపాయలు గౌరవ వేతనం ఇవ్వడం జరిగిందన్నారు. ఆ వేతనంతో మా పిల్లలను, కుటుంబాన్ని గౌరవంగా పోషించుకుంటూ వచ్చామన్నారు. దానికి కృతజ్ఞతగా వాలంటీర్ విధులకు స్వచ్ఛందంగా రాజీనామా చేసి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకోరావడానికి మా వంతు సహకారం, తోడ్పాటునందిస్తామని తెలిపారు.ప్రతి ఇంటికి ,ప్రతి గడపకు వెళ్లి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను వాళ్లకు అందిన లబ్ధిని వివరించి వైఎస్సార్సీపీని గెలిపించే బాధ్యతని తీసుకుంటామని వారు తెలిపారు.


రాజీనామా పత్రాలను అందచేస్తున్న దృశ్యం

# పెన్షన్లు ఇవ్వాలంటూ కలెక్టర్‌కు టిడిపి నేతల వినతి


కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందచేస్తున్న టీడీపీ నాయకులు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** :రాష్ట్ర ఖజానాలోని పెన్షన్ దారుల సొమ్మును జగన్ కమిషన్లకు కక్కుర్తి పడి తన మద్దతు దారులైన కాంట్రాక్టర్లకు దోచిపెట్టి వృద్ధప్యంతో ఇబ్బందులు పడుతున్న వృద్ధులు, వికలాంగులకు వెంటనే పెన్షన్లు ఇప్పించాలని టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ డిమాండ్ చేశారు. వాలంటీర్లకు బదులుగా ప్రభుత్వ సిబ్బందిచే పెన్షన్ దారులకు ఇంటి వద్ద డబ్బులు చెల్లించాలని కోరుతూ మంగళవారం జిల్లా కలెక్టర్ కు టిడిపి నేతలు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నరసింహ యాదవ్ మాట్లాడుతూ నెలనెలా చెల్లించాల్సిన పెన్షన్ ను జగన్ చేతకానితనంతో పెన్షన్ చెల్లించకుండా ప్రతిపక్ష పార్టీలపై అభియోగాలు మోపి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అరాచకాలన ప్రజలు గమనిస్తున్నారని రానున్న రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.ప్రతి విషయాన్ని రాజకీయం చేస్తూ విమర్శలకు దిగుతూ ఎలాగైనా ఎన్నికల్లో గెలవాలని వైసిపి ప్రయత్నిస్తుందని, రాజ్యాంగ వ్యతిరేక విధానాలను అమలు పరిచేలా ప్రయత్నిస్తున్న జగన్ ప్రభుత్వం 40 రోజుల్లో ఖాయమని, ఇప్పటికైనా ప్రజాఅభిప్రాయాల లను గౌరవించి ప్రజలకు సేవ చేయాలని వైసీపీకి సూచించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆర్ సి మునికృష్ణ, రవి నాయుడు, బిజీ కృష్ణ యాదవ్, పుష్పావతి,ఊట్ల సురేందర్ నాయుడు, సింధుజ, చేజర్ల మనోహర్ ఆచారి, ముని రామయ్య, రాజయ్య, చింత చెంగయ్య, ఆర్పీ శ్రీనివాసులు, ఆనంద గౌడ్, కంకణాల రజనీకాంత్ నాయుడు, యశ్వంత్ రెడ్డి, ఆనంద్ యాదవ్, రుద్రకోటి సదాశివం, కొట్టె హేమంత్ రాయల్ ఆముదాల తులసి దాస్, సత్తు మధుసూదన్ యాదవ్, రామచంద్ర చారి, గంధం బాబు, ధనుంజయ, శంకర్ పాల్గొన్నారు.

# సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీలు సహకరించాలి

### జాయింట్ కలెక్టర్, చిత్తూరు అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి శ్రీనివాసులు


అధికారులకు సూచనలు ఇస్తున్న జేసీ శ్రీనివాసులు

**చిత్తూరు కలెక్టరేట్ మేజర్‌న్యూస్.** భారత ఎన్నికల సంఘం 2024 సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి నిర్దేశకాలను జారీ చేయడం జరిగిందని, వీటిని అభ్యర్థులు, అధికారులు తప్పనిసరి గా పాటించాలని జాయింట్ కలెక్టర్, చిత్తూరు అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి పి. శ్రీనివాసులు అన్నారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్ లోని జాయింట్ కలెక్టర్ సమావేశపు మందిరం లో రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రింటింగ్ ప్రెస్ వారితో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జే సి మాట్లాడుతూ మార్చి 16న ఎన్నికల షెడ్యూల్ విడుదల అయినదని, ఈనెల 18న నోటిఫికేషన్ విడుదల కానున్నదని క్షేత్రస్థాయిలో అభ్యర్థులకు సంబంధించి మాన్యువల్ ఎన్నికల కమిషన్ ఇవ్వడం జరిగిందని ఆ మేరకు వ్యవహరించాల్సి ఉంటుందని అన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ప్రచారాలు నిర్వహించు కోవచ్చునని, నోటిఫికేషన్ విడుదల అయిన తర్వాత ప్రచార ఖర్చులు అభ్యర్థి ఖర్చులు గా భావించడం జరుగుతుందని అన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో అధికారులు కచ్చితంగా వ్యవహరించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు ఎన్నికల ప్రచారానికి సంబంధించి అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు. ఎన్నికల ప్రచారానికి అవసరమైన అనుమతులు ఆన్ లైన్ లేదా ఆఫ్ లైన్ లో దరఖాస్తు చేసుకొని పొందవచ్చునన్నారు. అనుమతులు లేకుండా ఎటువంటి ప్రచారాలు నిర్వహించకూడదని అన్నారు. సింగిల్ విండో విధానంలో అనుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎన్నికల నియమావళి ప్రకారం అసెంబ్లీ అభ్యర్థికి రూ.40 లక్షల వరకు ఖర్చు చేసుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా ఎన్నికలకు సంబంధించిన పరిశీలకులు జిల్లాకు రానున్నారని, చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి ముగ్గురు పరిశీలకులు రానున్నారని, ఎన్నికల ప్రచారం ఇతరత్రా వ్యవహారాలకు సంబంధించి వారు ఎప్పుడైనా ఎక్కడైనా పర్యటించే అవకాశం ఉందన్నారు. ఎన్నికలకు సంబంధించి ఏవైనా సమస్యలు, సందేహాలు ఉన్నట్లయితే అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి ఆర్ ఓ తో పాటు నలుగురు ఏఆర్వోలు అందుబాటులో ఉంటారన్నారు. జనవరి 22 తర్వాత వచ్చిన ఓటర్ నమోదు పత్రాలకు సంబంధించి విచారణ పూర్తి అవుతుందని, ఈనెల 15 వరకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించడం జరుగుతుందని, ఓటర్ల బదిలీకి సంబంధించి అనుమతులు ఉండవని అన్నారు. ఎన్నికల నియమావళి అమలుకు వివిధ బృందాలు ఏర్పాటు చేయడం జరిగిందని వారికి సహకరించాలని ఎన్నికల అధికారి అన్నారు.ఈ సమావేశం లో ఏఆర్వోలు అరుణ, శ్రీనివాసులు రెడ్డి, విజయలక్ష్మి లతోపాటు పలు కమిటీలకు సంబంధించిన సభ్యులు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి లోకేష్, బీఎస్పీ పార్టీ ప్రతినిధి భాస్కర్, టిడిపి పార్టీ ప్రతినిధులు రాజసింహులు, జగన్మోహన్, రాజశేఖర్, వైయస్సార్సీపి పార్టీ ప్రతినిధులు విజయానంద రెడ్డి, ప్రతాప్, ఉదయ్ కుమార్ లతో పాటు వివిధ రాజకీయ పార్టీల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగులతో
# పెన్షన్లు ఇవ్వాలి


వినతి పత్రాన్ని అందచేస్తున్న దృశ్యం

**కోట, మేజర్‌న్యూస్:** వాలంటీర్లు వద్దు సచివాలయాల ముద్దు అంటూ తెలుగుదేశం పార్టీ నాయకులు మంగళవారం కోట ఎంపీడీవో శంకరయ్యకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టిడిపి తిరుపతి మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఇప్పటివరకు పెన్షన్లను పంపిణీ చేస్తున్న వాలంటీర్లను తప్పించి సచివాలయ సిబ్బంది ద్వారా వృద్ధులు, వికలాంగులకు పెన్షన్లను వారి ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేయాలన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు వాలంటీర్ల సెల్ ఫోన్ లను, సిమ్ కార్డులను వెంటనే స్వాధీనం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ బీసీ సెల్ కార్యదర్శి తీగల సురేష్‌బాబు, టిడిపి నాయకులు నెల్లూరు మోహన్ రెడ్డి, వాకా విజయభాస్కర్ రెడ్డి, మారం రెడ్డి శ్రీధర్ రెడ్డి, పల్లెమల్లు వెంకట కృష్ణారెడ్డి ,ఎంపీటీసీ సురేష్, తల్లం శ్రీనివాసులు, మస్తాన్ భాష, నాగభూషణం, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి ఏడు గంగమ్మల గుడి పునర్నిర్మాణ పనులు పరిశీలన


పనులను పరిశీలిస్తున్న అంజూరు తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధ దేవాలయమైన ఏడు గంగమ్మ గుడి ఆలయం పున్న నిర్మాణ పనులను శ్రీకాళ హస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పరిచిలించి పనులను వేగవంతంగా చేయాల్సిందిగా కాంట్రాక్టర్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ ఉగాదికి అంత దేవాలయం స్లాబ్ పనులను పూర్తి చేసి ఉగాది తర్వాత గోపురం పనులు చేపట్టాల్సిందిగా కాంట్రాక్టర్కు తెలియజేశారు. అదేవిధంగా ఎంత త్వరగా పున్న నిర్మాణ పనులను పూర్తిచేస్తే ఏడు గంగమ్మ అమ్మవారి ఆలయాన్ని కుంభాభిషేకం చేయాలని కాంట్రాక్టర్లకు అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఇంజనీరింగ్ శాఖ అధికారులు మరియు కాంట్రాక్టర్ భాస్కర్ ముదిరాజ్ పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో
## తెలంగాణ ఎంపీ లింగయ్య యాదవ్

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని తెలంగాణ ఎంపీ లింగయ్య యాదవ్ దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం విఐపీ విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించు కున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు పట్టువస్త్రంతో సత్కరించి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపల తెలంగాణ ఎంపీ లింగయ్య యాదవ్ మాట్లాడుతూ శ్రీవారి దయతో కేసీఆర్ సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజల ముందుకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు.

# నీటిని పొదుపుగా వినియోగించండి : కమిషనర్ అదితి సింగ్ విజ్ఞప్తి



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** :వేసవి కాలంలో నీటి లభ్యత తక్కువగా ఉన్నందున నగర ప్రజలు నీటిని వృధా చేయకుండా, పొదుపుగా వాడుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ అదితి సింగ్ నగర ప్రజలకు మంగళవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. కమిషనర్ మాట్లాడుతూ వేసవి కాలం మొదలు కావడంతో భూగర్భ జలాలు అడుగంటి నీటి ఎద్దడి ఏర్పడే అవకాశము వున్నదన్నారు. తిరుపతి నగరపాలక సంస్థ త్రాగునీటి అవసర నిమిత్తం తెలుగుగంగ (కైలాసగిరి రిజర్వాయరు), కళ్యాణి డ్యాం, 388 పవర్ బోర్ వెల్స్, 226 చేతి పంపుల ద్వారా త్రాగునీరు సరఫరా చేస్తున్నామన్నారు. వర్షాభావ పరిస్థితి వలన రాబోవు మూడు నెలల్లో తెలుగుగంగ (కైలాసగిరి రిజర్వాయరు) కళ్యాణి డ్యాంలో నిల్వ ఉన్న నీరు పూర్తిగా ఖాళీ అయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయి అన్నారు. భూగర్భ జలాలు గణనీయంగా అడుగంటే పరిస్థితులు వున్నాయని, ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ కు తెలియజేశామన్నారు.ఈ పరిస్థితులను నగర ప్రజలు దృష్టిలో ఉంచుకుని త్రాగు నీటిని వృధా చేయకుండా పొదుపు చేయాలని కోరారు. నగరములో ఉన్నటువంటి వీధి కుళాయిలకు నీరు వృధా కాకుండా ఉండుటకు టాప్స్ అమర్చడం జరిగిందన్నారు. వీధి కుళాయి వద్ద అవసరమగు నీరు వినియోగించిన తరువాత కుళాయిని వెంటనే కట్టివేయాలన్నారు. ఇంటి కుళాయిల యజమానులు మీ కుళాయి కనెక్షన్ కి టాప్ విధిగా అమర్చాలని సూచించారు. రాబోవు ఈ మూడు నెలల్లో (ఏప్రిల్, మే, జూన్ ) రోడ్డు కడగడం, వాహనాలు ఇంటి ముందు కడగడం చేయరాదని, మీరు ఏర్పాటు చేసుకున్న సంపు, ట్యాంక్ నిండిన వెంటనే మోటార్, వాల్వ్ ఆఫ్ చేయాలని కోరారు. పాదచారులకు, వాహనదారుల సౌకర్యార్థం ప్రస్తుత వేసవికాల దృష్ట్యా నగరములో చలివేంద్రాలు నగరపాలక సంస్థ ఆద్వర్యంలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు పాదచారులు, వాహనదారులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నగర పాలక సంస్థ విన్నపాన్ని నగర ప్రజలు మన్నించి త్రాగునీటి విషయములో సహకారం ము అందించి, భవిష్యత్ తరాల వారికి త్రాగునీరు అందిచాలని, “సేవ్ వాటర్ – సేవ్ ఫ్యూచర్” అనే నినాదాన్ని ప్రజలు ఆచరించాలన్నారు. నగరపాలక సంస్థ ఆదేశాలను సూచనలు తప్పక పాటించాలని, లేని యెడల చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# కనుల పండువగా ప్రారంభమైన
# కనుపూరు ముత్యాలమ్మ జాతర

- 5వ తేదీ వరకు కొనసాగనున్న జాతర మహోత్సవాలు
- కోట మండలం సిద్దవరం గ్రామంలో పుట్టినిల్లు కుమ్మరింట నుంచి తూర్పు కనుపూరులోని మెట్టినిల్లు చాకలి ఇల్లు గంగ మిట్టపై తాటాకుల గుడిసెలు ఏర్పాటు
- గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్, డిఎస్పీ సూర్య నారాయణ రెడ్డిల ఆధ్వర్యంలో జాతర ఏర్పాట్లు పూర్తి
- డిఎస్పీ ఆధ్వర్యంలో జాతరలో గట్టి పోలీస్ బందోబస్తు
- 300 మంది పోలీసులతో పహారా
- సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాట్లు
- 108 ఫైర్, హెల్త్ క్యాంప్‌లు ఏర్పాట్లు
- జాతరకు 300 ఆర్టీసీ బస్సులు
- దేవాలయం వద్ద అమ్మ దర్శనానికి క్యూ లైన్లు ఏర్పాటు
- అమ్మవారి దర్శనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి
- ఆలయ కార్యనిర్వహణ అధికారి నవీన్ కుమార్



**చిల్లకూరు మేజర్‌న్యూస్:** మండలంలోని తూర్పు కనుపూరు గ్రామంలో మంగళవారం ముత్యాలమ్మ జాతర ప్రారంభమైంది. ఉగాదికి ముందు వచ్చే మంగళవారం నుంచి శుక్రవారం వరకు అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. కోట మండలం సిద్దవరం గ్రామంలో పుట్టినిల్లు కుమ్మరింట నుంచి తూర్పు కనుపూరులోని మెట్టినిల్లు చాకలి ఇల్లు గంగమిట్టపై తాటాకుల గుడిసెలు ఏర్పాటు చేసి మంగళవారం అర్ధరాత్రి పోలేరమ్మను ప్రతిష్ఠించారు. గణాచారి పుట్టింటి నుంచి పోలేరమ్మను పంబలోళ్ల వాయిద్యాల నడుమ ఊరేగింపుగా తీసుకొచ్చి ప్రతిష్ఠించడంతో జాతర ప్రారంభమైంది. జాతర ఏర్పాట్లను ఆర్డీవో కిరణ్‌కుమార్, డిఎస్పీ సూర్య నారాయణ రెడ్డి పరివేక్షణ చేశారు. ఆలయ ఈవో నవీన్ కుమార్ పర్యవేక్షించారు. గూడూరు సూర్య నారాయణ రెడ్డి రూరల్ సీఐ, ఎస్ఐలు జాతర వద్ద ఎలాంటి ఘర్షణలు, తోపులాటలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.



**ముత్యాలమ్మతో పాటు పోలేరమ్మకు భక్తులు మొక్కులు**

మండల పరిధిలోని తూర్పు కనుపూరులో నేటి నుంచి ముత్యాలమ్మ జాతర ప్రారంభం కానుంది. జాతరలో ముత్యాలమ్మతో పాటు పోలేరమ్మకు సైతం భక్తులు మొక్కులు తీర్చుకోవడం ఆనవాయితీ.

**జాతర ప్రస్థానం...**

మండలంలోని తూర్పు కనుపూరు, ఈదలవారిపాళెం, పోసినవారిపాళెం,రావులవారిపాళెం గ్రామాలు 1918కి పూర్వం వెంకటగిరి రాజుల పాలనలో ఉండేవి. వారు సింహాద్రి రామలింగయ్యశెట్టి ద్వారా ముత్యాలమ్మ విగ్రహాన్ని ప్రతిష్టింపజేసినట్లు స్థానికుల అభిప్రాయం. అప్పటి నుంచి వేసవి ప్రారంభంలో ఉగాదికి ముందు వచ్చే మంగళవారం నుంచి శుక్రవారం వరకు జాతర నిర్వహిస్తున్నారు. 1982 నుంచి క్రమం తప్పకుండా జాతర నిర్వహిస్తున్నారు. ఏప్రిల్ 2వ తేదీ జాతర ప్రారంభం మంగళవారం రాత్రి పోలేరమ్మ నిలుపుతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. నేడు బుధవారం(3తేదీ) యార గురునాథ స్వామి, అంకమ్మ దేవతల గ్రామోత్సవం, గొల్లల వేడుకలు, 4వ తేదీ పగలు గురునాథస్వామి గ్రామోత్సవం, రాత్రి అమ్మణ్ణి ఉయ్యాల సేవ, 5న శుక్రవారం ఉదయం పోలేరమ్మ సాగనంపు ఉత్సవం, వేలం పాటలు నిర్వహిస్తారు.

**జాతరకు 6లక్షల మంది భక్తులు**

ముత్యాలమ్మ జాతరకు 6లక్షల మంది భక్తులు వస్తున్నట్లు అంచనా వేశారు అధికారులు, అందుకు తగ్గ ఏర్పాట్లు చేశారు అధికారులు. ఈదలవారిపాళెం, అద్దేపల్లి, పోసినవారిపాళెం, రాములవారిపాళెం గ్రామాల్లో జాతరలో పాల్గొంటారు. జాతర ఏర్పాట్లను ఆలయ ఈవో నవీన్ కుమార్ పర్యవేక్షిస్తున్నారు.

**శ్రీ శ్రీ తూర్పు కనుపూరు ముత్యాలమ్మ జాతర వేడుకలు**

చిల్లకూరు మండలంలోని తూర్పు కనుపూరు లో వెలసిన శ్రీశ్రీ తూర్పు కనుపూరు ముత్యాలమ్మ జాతర నేటి నుండి ప్రారంభం అయ్యింది. ఈ సందర్భంగాఆలయ ఈవో నవీన్ కుమార్ మాట్లాడుతూ ఈ నెల2 నుండి 5వరకు శ్రీ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతర వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పేరు గాంచిన శ్రీ శ్రీ ముత్యాలమ్మ వేడుకలను కనులారా వీక్షించేందుకు తిరుపతి,నెల్లూరు జిల్లా ప్రజలే కాకుండా ఆంధ్ర, తెలంగాణ తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళ్ నాడు, కర్ణాటక రాష్ట్రాల నుండి అమ్మవారి భక్తులు తరలి రానున్నారు అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని తూర్పు కనుపూరు, రావుల వారి పాలెం, కొమరా వారి పాలెం ఇతర ప్రాంతాలలో అమ్మవారిని ఊరేగిస్తారు అని చెప్పారు. స్థానిక కుమ్మరి వాళ్లు తయారుచేసిన పోలేరమ్మ విగ్రహము ను అంగరంగ వైభవంగా మేళతాళాలతో రజకులు మోసుకు వచ్చి, స్థానిక గంగ మిట్టమీద ఏర్పాటు చేయబడిన గుడిసెలో అమ్మవారు కొలువు తీర ఉన్నారని తెలిపారు. ముత్యాలమ్మ అమ్మవారిని శాఖంబరిగా అలంకరించి పూజలు చేస్తారు అని పేర్కొన్నారు. ముత్యాలమ్మ జాతర లో భాగంగా గూడూరు పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.



## సంక్షేమ ప్రదాతకు ఘన స్వాగతం పలకండి

### - శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** 4వ తేదీన ఉదయం శ్రీకాళహస్తి నియోజకవర్గం రేణిగుంట నుండి బస్సు యాత్ర చేస్తూ శ్రీకాళహస్తి మీదుగా నాయుడుపేట వెళ్ళనున్న సంక్షేమ ప్రదాత ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డికి ఘన స్వాగతం పలకాలని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంగళవారం శ్రీకాళహస్తి పట్టణం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీకాళహస్తికి రానున్న జగనన్నకు కార్యకర్తలు ప్రజలందరూ సీఎం బస్ యాత్రకు స్వాగతం పలకాలని కోరారు. ప్రజలు, నాయకులు, కార్యకర్తలు ఆయా మండలాల వారీగా జగనన్న బస్సు యాత్రను విజయవంతం చేయాలని కోరారు. ముఖ్యమంత్రి రోడ్ షో గురువారం ఉదయం 9 గంటలకు రేణిగుంట, గురవరాజు పల్లి వద్ద ఉన్న గోడౌన్స్ నుండి ప్రారంభం కానుంది అనంతరం భారీ బైక్ ర్యాలీ నడుమ జగనన్న బస్సు యాత్ర ప్రారంభమై ఏర్పేడు జంక్షన్,మిట్ట కంద్రిగ జంక్షన్, ఏపీ సీడ్స్ కూడలి వరకు జరుగును. అనంతరం తొట్టంబేడు మండలం పొయ్య గ్రామం వద్ద లారీ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లతో జరిగే సమావేశంలో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ మిద్దెల హరి, లోకేష్ యాదవ్, గోరా, పఠాన్ ఫరీద్, పసల సుమతి, చింతామణి పాండు,బోర్డు మెంబర్ శీను,మార్కెట్ కమిటీ చైర్మన్ దాస్,ఆర్కాడ్ శంకర్, నందా, కోళ్లూరు హరినాయుడు, ముని రెడ్డి, పాలమంగళం రవి, ఫజల్,యానాదయ్య, గాడి పాకుల కిరణ్, లతా, రుసేంద్రమని, సాగిరాభి, షర్మిల ఠాగూర్, ధన లక్ష్మమ్మ, లతా, ముని లక్ష్మీ ,మాధవి తదితరులు పాల్గొన్నారు.





## చెంగుబళ్ళ పంచాయతీ గ్రామ వలంటీర్లు రాజీనామా

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని చెంగుబళ్ళ గ్రామ పంచాయతీకి చెందిన 14 మంది వాలంటీర్లు వారు విధులకు రాజీనామా చేశారు. శాంతిపురం మండల సచివాలయంలో ఎంపీడీవో మైత్రికు వారి యొక్క రాజీనామా పత్రాలను అందించారు, ఎంపీడీవో వారి రాజీనామా పత్రాలను ఆమోదించారు. ఈ సందర్భంగా చెంగుబళ్ళ పంచాయితీ కు సంబంధించిన గ్రామ వాలంటీర్లు మాట్లాడుతూ ఈసారి జరిగే ఎన్నికల్లో వైసీపీ పార్టీను మరియు జగన్మోహన్ రెడ్డి ను గెలిపించుకోవడం కోసం మేము మూకుమ్మడిగా రాజీనామాలు సమర్పించి గ్రామాలలో మా వంతు సహాయ సహకారాలను వైసిపి పార్టీకి అందించి గెలుపు కోసం మా వంతు కృషిని బాధ్యతగా చేస్తామన్నారు.మరలా వైసీపీ ప్రభుత్వమే గెలుస్తుందని వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవుతారని మేమందరం మరల వాలంటీర్లుగా విధులను చేపడతామని ఎల్లవేళలా ప్రజలకు మేము సేవలందించిన సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో చెంగుబల్ల సర్పంచ్ భార్గవి భాస్కర్ ఎంపిటిసి రమేష్ వైయస్సార్ నాయకులు హేమంత్ రెడ్డి భాస్కర్ పంచాయతీ వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## చంద్రబాబును లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపిస్తాం

**గుడిపల్లి, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీకి కంచుకోటలో ఉన్న కుప్పం నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వలసల పర్వం కొనసాగుతోంది. తెలుగుదేశం పార్టీ ఇంటింటా ప్రచారం కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని పొగురుపల్లి పంచాయతీలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. అందులో భాగంగా గుడిపల్లి మండలం మాజీ ఎంపీపీ, తెలుగుదేశం పార్టీ నాయకులు మునిరాజు, మండల అధ్యక్షులు బాబు నాయుడు ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన 15 కుటుంబాల వైఎస్ఆర్ పార్టీ కార్యకర్తలు తెలుగుదేశం కండువను కప్పుకొని చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేసేందుకు తమ వంతుగా సేవలు అందిస్తామని తమ ప్రతి ఒక్క ఓటు కూడా సైకిల్ గుర్తుకే వేస్తామని తెలిపినట్టు వారు తెలిపారు. అదేవిధంగా వారు ఇరువురు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కుప్పం అంటే ముందుగా గుర్తొచ్చే పేరు నారా చంద్రబాబునాయుడు అని అటువంటి కుప్పం నియోజకవర్గంలో మరో పార్టీ జెండా ఎగరబోవనివ్వమని కుప్పం అభివృద్ధికి ఎంతో కృషి చేసిన నారా చంద్రబాబు నాయుడు సొంత నియోజకవర్గంలో తనను ఓడిస్తామని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనడం హాస్యాస్పదంగా ఉందని, త్వరలో జరగబోయే ఎన్నికల్లో లక్ష ఓట్ల మెజారిటీతో నారా చంద్రబాబునాయుడు గెలిపించుకుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ భవాని చంద్రశేఖర్, మాజీ జెడ్పిటిసి బెటప్ప నాయుడు, నియోజవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు సుబ్బు, హేమంబార్ గౌడ్, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నగర కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా కలికిరి నరేష్



**తిరుపతి అర్బన్, మేజర్‌న్యూస్:** తిరుపతి నగర కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా కలికిరి నరేష్ నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం నగర కాంగ్రెస్ అధ్యక్షుడు యార్లపల్లి గోపి తన చేతులమీదుగా నరేష్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ గత కొన్ని నీళ్లు గా పార్టీ బలోపేతం కోసం నరేష్ చేసిన సేవలను గుర్తించిన అధిష్టానం ఈ బాధ్యతను ఆయనకు అప్పగించడం జరిగిందన్నారు. అనంతరం నరేష్ మాట్లాడుతూ తనకు ఈ అవకాశం కల్పించిన మాజీ కేంద్రమంత్రి డాక్టర్ చింతామోహన్, రాష్ట్ర మీడియా చైర్మన్ ఎన్. తులసి రెడ్డి,కాంగ్రెస్ నగర అధ్యక్షుడు యార్లపల్లి గోపి లకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా మైనారిటీ అధ్యక్షుడు పటేల్ అబ్దుల్ మజీద్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ భాను ప్రకాష్,ఎన్ ఎస్‌యుఐ తిరుపతి అధ్యక్షుడు షేక్ జావేద్, తిరుపతి నగర యువజన విభాగం అధ్యక్షుడు కే. వెంకటేష్ గౌడ్, తిరుపతి నగర మైనారిటీ అధ్యక్షుడు ముబారక్ బాషా షేక్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్లలో చైతన్యం కోసమే ర్యాలీ, మానవహారం



**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** (స్వీప్) ఓటర్‌లను చైతన్య పరచే కార్యక్రమంలో భాగంగా.. స్థానిక తహసీల్దార్ ఉదయభారతి ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం నుండి వరదయ్యపాలెం బస్టాండ్ వరకు ర్యాలీ, మానవహారం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఓటును నోటుకు అమ్ము కోవద్దని, సమర్థులైన నాయకున్ని ఎన్నుకుని, ప్రజాస్వామ్యం కాపాడాలని,స్థానిక తహసీల్దార్ ఉదయ భారతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపీడీఓకే అనసూయ, సచివాలయం, రెవెన్యూ, ఎంపీడీఓ, వైద్య శాఖల ఉద్యోగులు, డిగ్రీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్లు ఇంటి వద్దకే చేర్చాలి



**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** వృద్ధులు, వికలాంగులు,ఇతర పెన్షన్ లబ్ధిదారులకు ఇంటి వద్దకే పెన్షన్లు అందించేలా చర్యలు తీసుకోవాలి అని వరదయ్యపాలెం మండలం ఇంచార్జ్ ఎంపీడీవో కే అనసూయకు టిడిపి నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో నేరుగా నగదు పంపిణీ చేయాలని అన్నారు. అధికారకార్యక్రమాల నుండి వలంటీర్ వ్యవస్థను తప్పిస్తూ ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసిందని, వారికి ప్రభుత్వం అందించిన సెల్ ఫోన్లు సిమ్ కార్డులు స్వాధీనం చేసుకున్నదని,ఈ నేపథ్యంలో పెన్షన్లు సచివాలయ సిబ్బంది ద్వారా పంపిణీ చేయాలని ఆదేశాలు ఇచ్చారని, పెన్షన్లు సచివాలయ సిబ్బంది ద్వారా ఇళ్ల వద్దని పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. వృద్ధులను వికలాంగులను ఇతర పెన్షన్ లబ్ధిదారులను ఇబ్బందులకు గురి చేయకుండా వారింటి వద్దకు చేర్చే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో నిర్మల్, జయచంద్రనాయుడు,సమాధి నాగరాజు, పురుషోత్తం ముదిరాజ్, నూతలపాటి హరి ప్రసాద్, రమణయ్య, అభిరామ్, రమేష్ రెడ్డి, మోహన్ నాయుడు, శంకర్, భాస్కర్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, అగ్గి రామయ్య, సురేష్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, పాండూరు సురేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పలువురు వైసీపీలో చేరిక



**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** మండలంలోని గొల్లపల్లి పంచాయతీ బివి పురం గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్తలు రష్ అధినేత తిరుపతి చిత్తూరు ఉమ్మడి ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం వైసిపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలకు ఆకర్షితులై పార్టీలో చేరడం జరిగిందని అన్నారు. అనంతరం ఆ గ్రామానికి చెందిన రమణమ్మ సుబ్బారావు కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఇరువురు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం వారి కుటుంబాలకు అండగా సిపాయి భరోసా కింద 42 రకాల నిత్యవసర సరుకులు అందజేసి వారికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన రాబోయే సార్వత్రిక ఎన్నికలలో రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డిని మరోసారి సీఎంగా నియోజకవర్గంలో మధుసూదన్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకొని రాష్ట్ర అభివృద్ధికి నియోజకవర్గ అభివృద్ధికి సహకరిద్దామని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రత్నం రెడ్డి, బజాజ్ మురళి కృష్ణారెడ్డి బాలాజీ ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

## జగన్మోహన్ రెడ్డి వల్లే అవ్వాతాతలకు పింఛన్లు పంపిణీ ఆలస్యం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** బీజేపీ రాష్ట్ర కార్యదర్శి, శ్రీకాళహస్తి అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ బిజెపి కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం అవ్వాతాతల పింఛన్ల పంపిణీలో నిర్లక్ష్యంపైన విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ ప్రతి నెల 1వ తేదీన ఇస్తున్న పింఛన్ల మంజూరును ఆలస్యం కావడం హాస్యాస్పదంగా ఉందని, ఇది కేవలం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి యొక్క కక్షసాధింపు చర్యలు కారణంగానే రాష్ట్రవ్యాప్తంగా అవ్వాతాతలకు పింఛన్ల పంపిణీ ఆలస్యం జరుతున్నదని కోలా ఆనంద్ ఎద్దేవా చేశారు. పింఛన్లు మంజూరుకు కావాల్సిన మొత్తాలను తన సొంత గుత్తేదారులకు బట్వాడా చేయడం వల్ల ఖజానా ఖాళీ అయిందని, అందువలన ఇంతవరకు క్షేత్రస్థాయి అధికారులకు పింఛన్లు బడ్జెటు బట్వాడా కాకపోవడం వలన ఆలస్యం జరుగుతున్నదని తెలిపారు. తన పొరబాటును కప్పిపుచ్చుకునేందుకే ప్రతిపక్షాలు మీద, కేంద్ర ఎన్నికల కమిషన్ మీద నిందలు వేయడం జరుగుతుంది. తన సొంత వైసీపీకి ఓట్లు సమకూరుస్తున్నా వలంటీర్లను రెచ్చకొడుతూ నీచమైన ఓట్ల రాజకీయాలు చేస్తున్నారని అందుకు నిదర్శనం కేంద్ర ఎన్నికల కమిషన్ మీద, ప్రతిపక్షాలు మీద అసత్య ప్రచారాలు చేస్తూ, పింఛను దార్లును వలంటీర్ల ద్వారా ఓట్ల రాజకీయాలు చేస్తున్నారని, ఆ ప్రక్రియకు స్వస్తి పలికి వెనువెంటనే పింఛన్లు చెందిన బడ్జెటును వెనువెంటనే విడుదల చేయాలని, దాన్ని సచివాలయంలో ఉన్న ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శిలు, బిల్లు కలెక్టర్లు అవసరమైతే రెవిన్యూ సిబ్బందిని రంగంలోకి దించి ఒక్క రోజుల్లోనే అవ్వాతాతలకు ఇంటింటికీ వెళ్లి అందరికీ పింఛన్లు అందించవచ్చని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి హితవుపలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్, జిల్లా సెక్రెటరీ, అసెంబ్లీ పార్టీ కో – కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, జిల్లా అధికార ప్రతినిధి అమ్మపాలెం రమణా రెడ్డి, కిసాన్ మోర్చా నాయకులు కుప్ప ప్రసాద్, మోదుగుల నాగరాజు, జి.వి. అమర్నాధ్, తానికొండ్ల భరత్ నాయుడు, సింగమాల కుమార్,రవి కుమార్, సజ్జా హరీష్, నాని, రవి తదితరులు పాల్గొన్నారు.

## యువత చేతుల్లోనే రాష్ట్ర భవిష్యత్తు

**- వైసీపీ పాలనలో కరువైన ఉపాధి అవకాశాలు**

**- వచ్చే ఎన్నికల్లో ఆలోచించి ఓటు వేయండి**

**- కొత్తఓటర్లకు పులివర్తి వినీల్ విజ్ఞప్తి**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, ఈ ఐదేళ్లలో ఎంత నష్టం జరిగిందో ఒకసారి ఆలోచించాలని చంద్రగిరి టీడీపీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ అన్నారు. మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని, బాబు ఘరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా పులివర్తి వినీల్ శ్రీనివాసమంగాపురంలో పర్యటించారు. ఈ సందర్భంగా టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కొత్తగా ఓటు నమోదు చేసుకున్న వారికి పులివర్తి వినీల్ పలు సూచనలు అందజేశారు. ప్రభుత్వాల్ని గద్దె దించాలన్నా.. అందలం ఎక్కించాలన్నా.. యువత చేతుల్లోనే ఉందన్నారు. ఈ ఐదేళ్ల వైసీపీ పాలనలో ఉపాధి అవకాశాలు లేక యువత చాలా ఇబ్బందులు పడ్డారన్నారు. చాలా మంది పక్క రాష్ట్రాలకు ఉద్యోగాల కోసం వెళ్లారన్నారు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు పరిశ్రమల్ని ఆహ్వానించి ఎంతోమంది యువకు ఉపాధి కల్పించారని గుర్తు చేశారు. దానికి కియలాంటి పరిశ్రమ ఉదాహరణగా చెప్పారు. 2019లో చంద్రబాబు సీఎం కాకపోవడం వల్ల రాష్ట్రానికి చాలా నష్టం జరిగిందన్నారు. మరోసారి ఇలాంటి నష్టం జరగకుండా తొలిసారి ఓటు వేస్తున్న వారంతా టీడీపీ అభ్యర్థి నా తండ్రి పులివర్తి నానికి ఓటు వేసి గెలిపించాలని ఓటర్లును అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రాక్షసపాలన పారద్రోలాలి

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాక్షస పాలన పారద్రోలాలని సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు. మండలంలోని పుల్లూరు, ముమ్మారెడ్డి గుంట, అనకవోలు, కలవకూరు పంచాయతీ నందు తెలుగుదేశం పార్టీ ఇంటింటా ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ బాధ్యుడు నెలవల సుబ్రహ్మణ్యం, మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పరసా వెంకట రత్నం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ దుర్మార్గ పరిపాలనను దోపిడీ పరిపాలనను బంగాళాఖాతంలో కలిపే దానికి ప్రజలు ఎదురుచూస్తున్నారని వారు తెలిపారు. మండలంలో ఈ ఐదేళ్ల పాలనలో వైసీపీ నాయకులు ఇసుక మాఫియా, గంజాయి వ్యాపారం,గ్రావెల్ మాఫియా, అక్రమ రేషన్ బియ్యం ద్వారా సంపాదించిన అవినీతి సొమ్మును వైసీపీ పార్టీ గెలుపు కోసం ఖర్చు పెట్టే దానికి సిద్ధంగా ఉన్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ ప్రజా బలంతో రాజకీయం చేస్తుంటే వైసీపీ మాత్రం ధన బలంతో రాజకీయం చేస్తుందని వారు మండిపడ్డారు. అదేవిదంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రములో ఉన్న మహిళలకు సూపర్ సిక్స్ పథకాలను ప్రవేశ పెట్టారని తెలిపారు. సూళ్ల రుపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బిజెపి పార్టీ జనసేన పార్టీ బలపరిచిన ఉమ్మడి అభ్యర్థి నెలవల విజయ్ శ్రీ ని మీ అమూల్యమైన ఓటు ద్వారా అధ్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఉయ్యాల ప్రవీణ్, టీడీపి మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య, జనసేన పార్టీ మండల అధ్యక్షులు మల్లాం విజయ్ కుమార్,జిల్లా ఉపాధ్యక్షులు వేలూరు మురళి కృష్ణా రెడ్డి, ప్రధాన కార్యదర్శి దేవారెడ్డి నాగేంద్ర ప్రసాద్ రెడ్డి, ఉమ్మడి నెల్లూరు జిల్లా సర్పంచ్ సంఘం అధ్యక్షులు కందమూడి శివ కుమార్, స్థానికులు మారాబత్తిన గురవయ్య, పుల్లూరు గురువారెడ్డి, మేకపిల్ల వెంకటేష్, కలపాటి సురేష్, వట్టికుండల శేఖర్ నాయుడు, సీనియర్ నాయకులు పేరం రమేష్ నాయుడు, దామెర ప్రసాద్ నాయుడు, వేలూరు రమణయ్య, సిద్దలయ్య నాయుడు, తాళ్ల యుగంధర్ గౌడ్, హరి నాయుడు, రాపూరు పరుశురాం, రామచంద్ర రెడ్డి, నియోజకవర్గ ఐ టీడీపి అధ్యక్షులు గోపాల్ కృష్ణా తదితరులు పాల్గొన్నారు.



## బీసీల అభివృద్ధికి పాటుపడేది టీడీపీనే



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రాబోయే రోజుల్లో బీసీలకు అభ్యునతకు నిరంతరం కృషి చేసే పార్టీ తెలుగుదేశంపార్టీ అని శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి. రేణిగుంట మండలం గాజులమండ్యం నిర్వహించిన జయహో బీసీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ పది పాయింట్లతో బీసీ డిక్లరేషన్ తీసుకువచ్చిన టీడీపీ, జనసేన, బిజేపి. తాము అధికారంలోకి వస్తే బీసీలకు 50 ఏళ్లకే పింఛన్ అందిస్తామని ప్రకటించారు. అలాగే పింఛన్ మొత్తాన్ని 4 వేలకు పెంచుతామని చంద్రబాబు హామీ ఇచ్చారు అని అదేవిధంగా పెళ్లికానుక, చంద్రన్న బీమా మొత్తాన్ని పెంచి ఆ పథకాలను పునరుద్ధరిస్తామని వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా టీడీపీ, జనసేన, బిజేపి కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడును చంద్రారెడ్డి, సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యంరెడ్డి, యువ నాయకుడు ఎంజిరెడ్డి పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజయ సాయిరెడ్డిని కలిసిన కామిరెడ్డి



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రీజనల్ కోఆర్డినేటర్, నెల్లూరు పార్లమెంట్ వైఎస్ఆర్సిపి ఎంపీ అభ్యర్థి వేణుమాక విజయ్ సాయిరెడ్డిని ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాతో సత్కరించి నియోజకవర్గంలో ఉన్న పలు రాజకీయ విషయాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సుళ్లూరుపేట నియోజకవర్గంలో ముచ్చటగా మూడోసారి వైసీపీ జెండాను రెపరెపలాడించే విధంగా నా వంతు కృషి చేస్తానని వారికి గట్టి హామీ ఇచ్చారు.ఆయన వెంట వైసీపీ మండల ఎస్.సి.సె.ల్ అధ్యక్షులు గురవయ్య ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బీవీఎం శివశంకర్



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ప్రకటనలో ఉన్న వ్యక్తులను ఎట్టికెలకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిసిసి చీఫ్ అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి మంగళవారం వైయస్ ఘాటు వద్ద ఆమెఏపీ అసెంబ్లీ అభ్యర్థుల ను 175 మందిని ప్రకటించడం జరిగింది. ఇందులో పలమనేరులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద బివిఎం శివశంకర్ అభిమానులు నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో చేరుకుని బాణాసంచా పేల్చిసంబరాలు చేసుకున్నారు. ఇప్పటికే ఆయన పలమనేరు నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో ఉన్న నాయకులను ఆయన మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. కాంగ్రెస్ పార్టీఅధిష్టానంతనకు టికెట్టు కేటాయిస్తే తనకు కృషి చేయాలని వారిని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఫైరోజ్, సుధాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబానికి మూడు ఎకరాల భూమి

**గూడూరు రూరల్ మేజర్ న్యూస్:** పేద ప్రజలకు తాత్కాలిక పథకాలు తప్ప .శాశ్వత అభివృద్ధి ఏ ప్రభుత్వం చేయడం లేదని పేదలకు శాశ్వత ఆదాయం కల్పించినప్పుడు అభివృద్ధి సాధ్యమవుతుందని లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు విజయకుమార్ వెల్లడించారు. గూడూరు పట్టణంలోని రిటైర్డ్ ఎంప్లాయిస్ భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు విజయకుమార్ మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా పేదల అభివృద్ధి జరగడం లేదని తాత్కాలికమైన పథకాలతో వేలకోట్ల రూపాయలు అందిస్తున్నామని ప్రభుత్వాలు చెబుతున్న అవి పేదల అభివృద్ధికి ఉపయోగపడడం లేదని అన్నారు శాశ్వతమైన ఆదాయం కల్పించినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని పాదయాత్రలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు తెలుసుకున్నామని వెల్లడించారు ప్రజలకు సుపరిపాలన అందించేందుకు లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేశామని తిరుపతి పార్లమెంట్ అభ్యర్థిగా నేను పోటీ చేస్తున్నానని పేర్కొన్నారు.




# కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ కేపీఎస్ వాసు



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా చంద్రగిరి నివాసి, సుపరిచితుడు గతంలో ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమిపాలైన సామాజికవేత్త డాక్టర్ కేపీఎస్ వాసును కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసింది. 2019 ఎన్నికల్లో డాక్టర్ కెపిఎస్ వాసు ఎమ్మెల్యేగా పోటీ చేశారు. అప్పటినుంచి ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పార్టీ కార్యకర్తలకు అండగా ఉన్నారు. పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు కూడా పార్టీలో కొనసాగారు. ఆయనకు అనేక అవకాశాలు ఉన్నప్పటికీ ఇతర పార్టీలకు వెళ్లకుండా కాంగ్రెస్ పార్టీలో కొనసాగారు. గత కొన్ని సంవత్సరాలుగా చంద్రగిరి పట్టణంలో ఆర్ఎంపీ డాక్టర్ గా ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారు. నియోజకవర్గంలో కెపిఎస్ వాసు అంటే తెలియని వారు ఉండరు. దీంతో కాంగ్రెస్ పార్టీ డాక్టర్ కెపిఎస్ వాసు రెండోసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంపిక చేసింది. 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ డాక్టర్ కెపిఎస్ వాసును బలవంతంగా బరిలో దింపింది. అయితే ప్రస్తుతం ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి పలువురు నేతలు ముందుకు వచ్చారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే టికెట్ కోసం 12 మంది దరఖాస్తు చేసుకున్నారు. అధిష్టానం చంద్రగిరిలో ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి డాక్టర్ కెపిఎస్ వాసు అర్హుడని నిర్ణయం తీసుకొని అతని పేరు పిసిసి అధ్యక్షురాలు షర్మిలారెడ్డి అనేక పేర్లు పరిశీలించినప్పటికీ పీసీసీ ఉపాధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి సూచన మేరకు డాక్టర్ కెపిఎస్ వాసు పేరును ఫైనల్ చేశారు.

**సంతోషంగా ఉంది డాక్టర్ కెపిఎస్ వాసు**

అఖిలభారత కాంగ్రెస్ పార్టీ చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా తన పేరును ప్రకటించడం చాలా సంతోషంగా ఉందని అభ్యర్థి డాక్టర్ వాసు తెలిపారు. తనకు రెండుసార్లుగా ఎమ్మెల్యే టికెట్ను తనకు కేటాయించడం మరింత సంతోషాన్ని కలిగించిందని చెప్పారు. ప్రస్తుతం కాంగ్రెస్ టికెట్ కోసం చాలామంది ప్రయత్నిం చారని, అందులో తాను కూడా కాంగ్రెస్ టికెట్ కోసం దరఖాస్తు చేశానని చెప్పారు. అయితే ఏపీ పిసిసి అధ్యక్షురాలు షర్మిల రెడ్డి అన్ని దరఖాస్తులను పరిశీలించి ఏఐసిసి అనుమతితో తన పేరును చివరిగా ప్రకటించడం సంతోషకరమని తెలిపారు. తాను ప్రజల్లోకి ప్రభుత్వ వైఫల్యాలను తీసుకెళ్తామని తెలిపారు. పిసిసి ఉపాధ్యక్షులు వేణు గోపాల్ రెడ్డి, ఇతర కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సూచనల మేరకు తమ ప్రచారాన్ని నిర్వహిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయ కులను కలుపుకొని గ్రామస్థాయి నుంచి ప్రచారాన్ని నిరూపిస్తామని ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ డాక్టర్ కెపిఎస్ వాసు తెలిపారు.

## సిద్ధం ర్యాలీ విజయవంతం చేద్దాం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బస్సుయాత్ర సిద్ధం ర్యాలీ జరగనున్నది, శ్రీకాళహస్తి నాయీ బ్రాహ్మణలందరూ కలిసి తరలిరావాలి అని వైఎస్ఆర్ పార్టీ నాయకులు ఆవులపాటి శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు అరాచకాలు అవమానాలు అన్ని ఇన్ని కావు, సెక్రటేరియట్‌లో మన నాయీ బ్రాహ్మణులను అంటరానివాళ్లుగా మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి మన కోసం మన కులం కోసం జీవో నెంబరు 50 దేవస్థానాల్లో మెంబర్‌గా, జీవో నెంబర్ 114 జీవో నెంబర్ 110 ఇలా ఎన్నో మంచి పనులు మన కులం కోసం మన కోసం చేశారు చేస్తున్నారు.

### బీజేపీ, జనసేన, టీడీపీ కూటమి
# అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలి



**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** వరదయ్యపాలెంలో జనసేన,బిజెపి ముఖ్య నాయకులతో తిరుపతి పార్లమెంటు బిజెపి కూటమి అభ్యర్థి వరప్రసాద్ పరిచయ కార్యక్రమం నిర్వహించారు. బిజెపి మండల అధ్యక్షులు పురుషోత్తం ముదిరాజ్, జనసేన మండల అధ్యక్షులు చిరంజీవి యాదవ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో చెన్నై రాయపురం జిల్లా ఆర్థిక విభాగం అధ్యక్షులు కేబి గురుదేవ్,మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుతం భారతదేశ స్థాయిలో మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకుంటున్నటువంటి సందర్భంలో నరేంద్ర మోడీని మరోసారి ప్రధానమంత్రి చేసుకోవాల్సిన అవసరం అందరిపై ఉందన్నారు.నారా చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ బాగా ఆలోచించి తనను తిరుపతి పార్లమెంటు అభ్యర్థిగా నియమించారని, అందరి కృషివలన సత్యవేడు నియోజకవర్గంలో వారి ఆలోచనలు విజయం సాధించాలి అంటే ప్రతి పోలింగ్ బూత్‌ను కమలం సైకిల్ గుర్తులపై ఓట్లు వేయించి గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ నాయకురాలు సుబ్బరత్నమ్మ, సిద్ధలయ్య, మని కృష్ణయ్య, భాస్కర్ రెడ్డి,రవి, జిల్లా యువ మోర్చా డిల్లీ ప్రకాష్, ఆనంద్, నారాయణ, చంద్ర, టీడీపీ రమణయ్య, వరదయ్యపాలెం జనసేన వైస్ ప్రెసిడెంట్ తులసీరామ్ టి శిరీష ప్రధాన కార్యదర్శి వెంకటేష్, కేశవ, వసంత్, వినోద్, పృథ్వి, పరశురాం, ప్రసాద్ సత్యవేడు నాయకులు కుల శేఖర్ రెడ్డి రెడ్డి, తదితరులు వున్నారు.

## సచివాలయ సిబ్బంది ద్వారా పెన్షన్ పంపిణీ చేయాలి

**వాకాడు, మేజర్‌న్యూస్:** సామాజిక పింఛన్లు తక్షణం సచివాలయ సిబ్బంది ద్వారా పెన్షన్ దారులకు గృహాలకు వెళ్లి పింఛన్ నగదు పంపిణీ చేయాలని టిడిపి నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ఉదయం వాకాడు మండలం టిడిపి కార్యవర్గం, ఆ పార్టీ మండల అధ్యక్షుడు దువ్వూరు మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇన్చార్జి ఎంపీడీవోకు వినతిపత్రం అంద జేశారు. ఇకనైనా కుంటి సాకులు మాని, తక్షణం సచివాలయ సిబ్బంది ద్వారా పెన్షన్లు పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. టిడిపి నాయకులుదోసకాయల కృష్ణమూర్తి, కుంచం దయాకర్, చంద్రయ్య, సుధాకర్ రెడ్డి, మాజీ జడ్పిటిసి ప్రమీల, గోవిందయ్య, శ్రీనివాస్ రెడ్డి, వాకాడు మండలం బిజెపి అధ్యక్షుడు కే.వల్లి ప్రసాద్ తదితరులు ఉన్నారు.



## తెదేపా ఇంటింటి ప్రచారం



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలం లోని పుంగనూరు తెలుగుదేశం, జనసేన పార్టీ శాసన సభ అభ్యర్థి చల్లా రామచంద్ర రెడ్డి ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు గువ్వల రమేష్ రెడ్డి (చిట్టి) చౌడేపల్లి మండలం గడ్డంవారిపల్లి పంచాయతీ నందు ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. మొదట బత్తలాపురం గ్రామంలో ప్రారంభించారు గ్రామ నాయకులు, కార్యకర్తలు రమేష్ రెడ్డి (చిట్టి) గజమాల వేసి పూలవర్షం కురిపిస్తూ బాణాసంచా పేల్చి ఘన స్వాగతం పలికారు. ఎన్నికల ప్రచారం ప్రారంభించిన రమేష్ రెడ్డి (చిట్టి) రాములవారి ఆలయం, గంగమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బత్తలాపురం గ్రామంలో పలువురు వైసిపి ముఖ్య నాయకులు మల్లికార్జున, చంద్రమౌళి, యువత రమేష్ రెడ్డి (చిట్టి) ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబు నాయుడు చేపట్టిన సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ప్రతి ఇంటి ఆడపడుచు రమేష్ రెడ్డి కి మంగళ హారతులతో స్వాగతం పలికారు. అనంతరం పెద్దకంపల్లి, చౌడగానిపల్లి, గడ్డంవారిపల్లి, తెల్లనీళ్లపల్లి లో ఎన్నికల ప్రచారం సాగించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన నాయకులు కార్యకర్తలు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఏర్పాట్లన్నీ పక్కాగా ఉండాలి

**- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.జి. లక్ష్మీ శ**
**- ఇంటీరియం స్ట్రాంగ్ రూం, డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్ల పరిశీలన**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గానికి సంబంధించిన ఈవిఎంలను భద్ర పరచు ఇంటీరియం స్ట్రాంగ్ రూం, డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లను శ్రీ వెంకటేశ్వర పశువైద్య విశ్వ విద్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు నేపథ్యంలో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.జి. లక్ష్మీ శ సంబంధిత ఈఆర్‌ఓ నిషాంత్ రెడ్డితో కలిసి పరిశీలించి పలు సూచనలు చేశారు. మంగళవారం ఉదయం స్థానిక శ్రీ వెంకటేశ్వర పశు వైద్య విశ్వ విద్యాలయం ప్రాంగణంలో 166- చంద్రగిరి నియోజకవర్గం సంబంధించిన ఈవిఎంలను భద్ర పరచు ఇంటీరియం స్ట్రాంగ్ రూంను అందులో లోక్ సభ, శాసన సభ కు సంబంధించిన ఈవీఎంలను భద్రపరచు గదులను పరిశీలించారు. అదే ప్రాంగణంలో ఏర్పాటు చేయనున్న డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్ల ప్రాంతాన్ని పరిశీలించి ఈఆర్‌ఓకు పలు సూచనలు చేశారు. భద్రతా పరమైన అంశాలతో సహా అన్నీ ఏర్పాట్లు పక్కాగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, తహశీల్దార్లు చంద్రగిరి మారుతి, చిన్న గొట్టిగల్లు నాగరాజు, ఎర్రవారి పాలెం బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు

# రాజకీయ పార్టీలు సహకరించాలి

**- జాయింట్ కలెక్టర్, చిత్తూరు అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి శ్రీనివాసులు**



రాజకీయ పార్టీల అభ్యర్థులు సమావేశంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్, చిత్తూరు అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి శ్రీనివాసులు

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** భారత ఎన్నికల సంఘం 2024 సార్వత్రిక ఎన్నికల కు సంబంధించి నిర్దేశకాలను జారీ చేయడం జరిగిందని, వీటిని అభ్యర్థులు, అధికారులు తప్పనిసరిగా పాటించాలని జాయింట్ కలెక్టర్, చిత్తూరు అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి పి. శ్రీనివాసులు అన్నారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్ లోని జాయింట్ కలెక్టర్ సమావేశపు మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రింటింగ్ ప్రెస్‌వారితో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ మార్చి 16న ఎన్నికల షెడ్యూల్ విడుదల అయినదని, ఈనెల 18న నోటిఫికేషన్ విడుదల కానున్నదని క్షేత్ర స్థాయిలో అభ్యర్థులకు సంబంధించి మాన్యువల్ ఎన్నికల కమిషన్ ఇవ్వడం జరిగిందని ఆ మేరకు వ్యవహరించాల్సి ఉంటుందని అన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ప్రచారాలు నిర్వహించుకోవచ్చునని, నోటిఫికేషన్ విడుదల అయిన తర్వాత ప్రచార ఖర్చులు అభ్యర్థి ఖర్చులుగా భావించడం జరుగుతుందని అన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో అధికారులు కచ్చితంగా వ్యవహరించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు ఎన్నికల ప్రచారానికి సంబంధించి అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు. ఎన్నికల ప్రచారానికి అవసరమైన అనుమతులు ఆన్ లైన్ లేదా ఆఫ్ లైన్‌లో దరఖాస్తు చేసుకొని పొందవచ్చునన్నారు. అనుమతులు లేకుండా ఎటువంటి ప్రచారాలు నిర్వహించకూడదని అన్నారు. సింగిల్ విండో విధానంలో అనుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎన్నికల నియమావళి ప్రకారం అసెంబ్లీ అభ్యర్థికి రూ. 40 లక్షల వరకు ఖర్చు చేసుకోవచ్చని తెలిపారు.

అదేవిధంగా ఎన్ని కలకు సంబంధించిన పరిశీలకులు జిల్లాకు రానున్నారని, చిత్తూరు అసెంబ్లీ నియోజక వర్గానికి సంబంధించి ముగ్గురు పరిశీలకులు రానున్నారని, ఎన్నికల ప్రచారం ఇతరత్రా వ్యవహారాలకు సంబంధించి వారు ఎప్పుడైనా ఎక్కడైనా పర్యటించే అవకాశం ఉందన్నారు. ఎన్నికలకు సంబంధించి ఏవైనా సమస్యలు, సందేహాలు ఉన్నట్లయితే అసెంబ్లీ నియోజక వర్గానికి సంబంధించి ఆర్ ఓ తో పాటు నలు గురు ఏఆర్వోలు అందుబాటులో ఉంటార న్నారు. జనవరి 22 తర్వాత వచ్చిన ఓటర్ నమోదు పత్రాలకు సంబంధించి విచారణ పూర్తి అవుతుందని, ఈనెల 15 వరకు వచ్చి న దరఖాస్తులను పరిశీలించడం జరుగుతుందని, ఓటర్ల బదిలీకి సంబంధించి అనుమతులు ఉండవని అన్నారు. ఎన్నికల నియమావళి అమలుకు వివిధ బృందాలు ఏర్పాటు చేయడం జరిగిందని వారికి సహకరించాలని ఎన్నికల అధికారి అన్నారు. ఈ సమావేశం లో ఏఆర్వోలు అరుణ, శ్రీనివాసులు రెడ్డి, విజయ లక్ష్మి లతోపాటు పలు కమిటీలకు సంబంధించిన సభ్యులు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి లోకేష్, బీఎస్పీ పార్టీ ప్రతినిధి భాస్కర్, టిడిపి పార్టీ ప్రతినిధులు రాజసింహులు, జగన్మోహన్, రాజశేఖర్, వైయస్సార్సీపి పార్టీ ప్రతినిధులు విజయానంద రెడ్డి, ప్రతాప్, ఉదయ్ కుమార్ లతో పాటు వివిధ రాజకీయ పార్టీల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు.

# కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు భేష్

**- అధికారులకు బదిలీ... ఒక గుణపాఠం కావాలి**
**- టీడీపీ రాష్ట్ర అధికార పతినిధి సప్తగిరి పసాద్**
**- పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్**



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్

**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:** వైసిపికి ఊడిగం చేస్తున్న ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల పైన కేంద్ర ఎన్నికల సంఘం బదిలీ వేటు వేయటం కిందిస్థాయి ఉద్యోగస్తులకి, మిగతా ఉద్యోగస్తులకి ఒక గుణపాఠం కావాలి. ఐఏఎస్ ఐపీఎస్ అధికారులను ఎన్నికలు విధులకు దూరంగా పెట్టడాన్ని తెలుగుదేశం పార్టీ ఆహ్వానిస్తున్నది. మిగతా అధికారులు అందరూ కూడా ఈ యొక్క నిర్ణయాన్ని ఒక గుణపాఠంగా తీసుకొని ... ఎన్నికల ప్రవర్తన నియమావాలిని అనుసరించి పని చేయాలి. వైసీపీ నాయకులకి తొత్తుల్లాగా, ఊడిగం చేసినటువంటి అధికారులు ఈరోజు సిగ్గుతో తల దించుకోవాల్సిన అవసరం ఉంది. ఎన్నికలు విధులకు 2024 వరకు వీళ్ళకి ఎటువంటి ఎన్నికల బాధ్యతను అప్పగించకూడదు అని చెప్పి ఎన్నికల కమిషన్ తీర్పునివ్వడాన్ని ఆదేశాలు ఇవ్వటాన్ని తెలుగుదేశం పార్టీ హృదయపూర్వక ఆహ్వానిస్తున్నది. కొందరు అధికారులు ఇప్పటికి కూడా వైసిపికి ఊడిగం చేస్తున్నారు. ముఖ్యంగా పలనాడు ఎస్పి సాక్షాత్తు ప్రధానమంత్రి కార్యక్రమానికి కూడా తగిన భద్రత ఏర్పాట్లు చేయలేదంటే వీరి యొక్క పక్షపాతం ఏ విధంగా ఉందో ఒకసారి అర్థం చేసుకోవచ్చు. అంతేకాకుండా బైండ్ ఓవర్ పేరుతో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను, జనసేన కార్యకర్తలను, సామాన్య ప్రజల్ని, పోలీస్ స్టేషన్ పిలిపించి భయపెట్టడం జరిగింది. దానికి ప్రతిఫలం ఈరోజు అనుభవిస్తున్నారు. ఈరోజుబదిలీ అయినటువంటి అధికారులు కూడా గుణపాఠం నేర్చుకోవాలి. జగన్మోహన్ రెడ్డిగాని వీరిని వాడుకున్న వాళ్ళు వీరిని కాపాడలేనటువంటి పరిస్థితి ఏర్పడింది. కిందిస్థాయి ఉద్యోగస్తులు ఎమ్మార్వోలు, ఎస్సైలు, సీఐలు, డీఎస్పీలు, ఆర్డిఓలు, మున్సిపల్ కమిషనర్లు, మెప్మా సిబ్బంది, ఏపీవోలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, వెలుగు సిబ్బంది, గ్రామ సచివాలయం సిబ్బంది, దీనిని ఒక గుణపాఠంగా తీసుకుని చిత్తశుద్ధితో పని చేయాలి.

ఎన్నికల కమిషన్ ఈరోజు సాయం త్రానికి అంతా తక్షణం వీళ్ళ యొక్క బాధ్య తల్ని కిందిస్తమా సభార్డినేట్స్‌కు అప్పగించి తప్పుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. మంగళ వారం సాయంత్రానికి అంతా ఒక్కొక్క పోస్ట్‌కి ముగ్గురు అధికారులతో కూడిన ప్యానల్‌ని కేంద్ర ఎన్నికల కమిషన్‌కి సమర్పించమని ఆదేశాలు ఇవ్వటం సంతోషించదగ్గ విషయమని ఈ సందర్భంగా తెలియజేసుకుంటూ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించవలసిన అవసరం ఎంతైనా ఉంది. శాంతి భద్రతలను కాపాడి ప్రజలు స్వేచ్ఛగా, ప్రశాంతంగా తమ ఓటు హక్కుని వినియోగించుకోవడానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి. ఇప్పుడు కేంద్ర ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయం జగన్ సర్కార్‌కు చెంపపెట్టు లాంటి నిర్ణయమని తెలిపారు. ఈ విలేఖరుల సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్, టిడిపి కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, పూతలపట్టు నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు ధరణి ప్రకాష్ పాల్గొన్నారు.

# వేడుకగా ప్రారంభమైన మహాకుంభాభిషేక మహోత్సవం

**శాస్త్రోక్తంగా అంకురార్పణ, హోమ పూజలు, జలాధివాసం**



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో వెలిసిన శ్రీతాళ్లపాక పెద్ద గంగమ్మ ఆలయ జీర్ణోద్ధరణ, పునః ప్రతిష మహా కుంభాభిషేక మహోత్సవం మంగళవారం చేపట్టిన అంకురార్పణతో వేడుకగా ప్రారంభమైంది. శోభకృత్ నామ సంవత్సరం, ఫాల్గుణ మాసం, బహుళ దశమి గురువారం శ్రవణానక్షత్రయుక్త వృషభ లగ్న శుభ పుష్కరాంశం భోజైన గురువారం ఉదయం 9.10 గంటలకు అమ్మవారి ఆలయంలో దేవతా యంత్రం. విగ్రహ, శిఖర కలశ స్థాపన, పునః ప్రతిష్ట కుంభాభిషేక మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా తొలి రోజై మంగళవారం ఆలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన యాగశాలలో ప్రత్యేక పూజలు చేపట్టారు. వేది పండితుల వేద మంత్రోచ్చరణల నడుమ గణపతి హోమం. కలశ స్థాపన, వాస్తు హోమం వంటి హోమ పూజలను చేపట్టారు. సాయంత్రం 6 గంటలకు అంకురార్పణంతో పాటు రాత్రి జలాధివాసం క్రతువును పూర్తి చేశారు. కాగా రెండ రోజు బుధవారం ఉదయం 10 గంటలకు పంచగవ్య అధివాసం, బింబశుద్ధి, సాయంత్రం 4గంటలకు ధాన్యాధివాసము, 5 గంటలకు పుష్పాధివాసం, గంటలకు శయ్యాధివాసము వంటి పూజా క్రతువులను వేద పండితులు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో గ్రూపు ఆలయాల ఈవో కె. మమత, ఆలయ కమిటీ చైర్మన్ బాబు యాదవ్, కమిటీ సభ్యులు, అర్చక స్వాములు, పాల్గొన్నారు.

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## జగన్‌ను కలిసిన హరిప్రసాద్ రెడ్డి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** విద్యార్థి సంఘం నాయకులు వి.హరిప్రసాద్ రెడ్డి మంగళవారం బస్సు యాత్రలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హరి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఐదు సంవత్సరాల రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనలో విద్యార్థులకు, నిరుద్యోగులకు సీఎం జగన్ ఎనలేని సేవలందించినట్లు కొనియాడారు. విద్యార్థులకు బంగారు భవిష్యత్తు బాటలు వేసే లాగా పాఠశాలలను పునరుద్ధరించడంతో పాటు ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టి పేదింటి పిల్లల భవిష్యత్తును ఉన్నత శిఖరాలను అధిరోహించే లాగా అభివృద్ధి చేశారన్నారు మళ్లీ జగనన్నే రావాలి విద్యార్థులు, నిరుద్యోగుల కోసం మరిన్ని గొప్ప పథకాలను తీసుకురావాలని ఆశిస్తూ జగనన్నకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘ నాయకులు పాల్గొన్నారు.

## రైతు భరోసా కేంద్రాలు తనిఖీ చేసిన వ్యవసాయ శాఖ అధికారి



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్**:కార్వేటినగరం మండలంలో ఉన్న అమ్మపల్లి, కత్తెరపల్లి, ఆలత్తూరు, రైతు భరోసా కేంద్రాలను వ్యవసాయ శాఖ అధికారులు హేమలత పరిశీలించారు. ఈ సందర్భంగాఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రస్తుత వేసవిలో ఎటువంటి పంటలు వేసుకోవాలి, అధిక లాభాలు వస్తాయి, రైతులకు వివరించాలన్నారు సిబ్బంది పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణులకు బోర్డులో ఆవకాశం కల్పిస్తాం

### జనసేనలో భారీగా నాయిబ్రాహ్మణుల చేరిక ...ఉమ్మడి జనసేన అభ్యర్థి అరణి శ్రీనివాసులు





**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుపతిలోని నాయి బ్రాహ్మణులకు సముచిత స్థానం కల్పిస్తూ వారికి తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డులో అవకాశం కల్పించేందుకు కృషి చేస్తానని ఉమ్మడి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి అరణి శ్రీనివాసులు స్పష్టం చేశారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సిద్ధాంతాల నచ్చి తిరుమల తిరుపతికి సంబంధించిన నాయి బ్రాహ్మణులు జనసేన పార్టీలో చేరారు. మంగళవారం తిరుపతిలోని ఓ ప్రైవేట్ హొటల్లో నాయి బ్రాహ్మణుల ఆత్మీయ సమావేశం నిర్వహించి నాయి బ్రాహ్మణ సేవ సంఘం రాష్ట్ర కార్యదర్శి బుజ్జిబాబు ఆధ్వర్యంలో సుమారు 200కు పైగా జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి జనసేన టిడిపి బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు పార్టీ కండువాను వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ తిరుమలలో శ్రీవారి భక్తులకు తలనీలాలు తీసే అవకాశం నాయి బ్రాహ్మణులకు దక్కడం దేవుని కృపాన్నారు. తిరుపతిలో నాయి బ్రాహ్మణులకు కమ్యూనిటీ హాలు నిర్మిస్తామని, అలాగే అధికారంలోకి వచ్చిన వెంటనే చంద్రబాబు పవన్ కళ్యాణ్ తో మాట్లాడి టిటిడి బోర్డులో నాయి బ్రాహ్మణులకు అవకాశం కల్పించేందుకు కృషి చేస్తానని తెలియజేశారు. అలాగే నియోజకవర్గ పరిధిలో నామినేటెడ్ పదవుల్లో ప్రాథమిక కల్పిస్తూ టిటిడిలో ఖాళీగా ఉన్న క్షురకులను పర్మెంటు చేసేందుకు తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. అలాగే వారికి నివాస గృహాలను ఏర్పాటు చేసేందుకు ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరి ప్రసాద్ మాట్లాడుతూ నాయి బ్రాహ్మణుల సమస్యలను నెరవేర్చేందుకు జనసేన అండగా నిలుస్తుందని తెలిపారు. కూటమి పార్టీ నాయకత్వాలతో మాట్లాడి చర్చించి మీకు న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో గాజు గ్లాసు గురుపై ఓటు వేసి ఆరణి శ్రీనివాసులును అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. బుజ్జి బాబు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలకు ఆకర్షితులై జనసేనలో చేరినట్లు తెలిపారు. రాష్ట్రంలోనూ తొలిసారిగా నాయి బ్రాహ్మణులు జనసేన పార్టీలో తిరుపతిలో చేరారన్నారు. నాయి బ్రాహ్మణులకు ఎమ్మెల్యేగా ఎమ్మెల్సీగా అవకాశాలు కల్పించాలని కోరారు. అలాగే బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇప్పించాలని, నాయి బ్రాహ్మణులకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ముందుగా ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులుకు నాయి బ్రాహ్మణులు మంగళ వాయిద్యాల నడుమ స్వాగతం పలికి ఆహ్వానించారు. అనంతరం నాయి బ్రాహ్మణులందరూ ఘనంగా సన్మానించారు.

## బొజ్జల సుధీర్ రెడ్డిని ఎమ్మెల్యే గా గెలిపించడమే లక్ష్యం - పూడి మురళి



**రేణిగుంట, మేజర్‌న్యూస్:**సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో శ్రీ కాళహస్తి నియోజక వర్గ ఎమ్మెల్యే బిజెపి, ఉమ్మడి , జనసేనా, అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి ఇంటింటికి మీ బొజ్జల ప్రచారం పాయల్ సెంటర్లో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన బొజ్జలో రిషితా రెడ్డిని పూడి మురళి దుసాలువతో ఘనంగా సత్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం బొజ్జల రిషిత రెడ్డి గ్రామంలోని ఇంటింటికి చేరుకొని వారి యొక్క సమస్యలను తెలుసుకొని వాటి యొక్క పరిష్కారాన్ని తెలుగుదేశం ప్రభుత్వం రాగానే దగ్గరుండి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం తెలుగుదేశం పార్టీ సీనియర్ సభ్యుడు పూడి మురళి మాట్లాడుతూ శ్రీకాళహస్తి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలన్న అటు చంద్రబాబు నాయుడు నాయకత్వం మళ్లీ రావాలని మన పల్లె మనవాడ మన గ్రామము మన ఊరు బాగుండాలంటే శ్రీకాళహస్తిలో బొజ్జల సుధీర్ రెడ్డి నాయకత్వం వహించాలని అందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషిచేసి బొజ్జల సుధీర్ రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించుకోవాలని అంతేకాకుండా ఈరోజు తమ గ్రామానికి ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమంలో భాగంగా బొజ్జల రిషితా రెడ్డి రావడం మా గ్రామంలోని మహిళలు ప్రజలు పార్టీ అభిమానులు ఎంతో ఆనందంతో ఉరకలు వేస్తూ ప్రచారంలో పాల్గొనడం విశేషణ స్పందన మా గ్రామం నుండి మళ్లీ మొదలవడం మంచి శుభ సూచిక కు దారితీస్తుందని తెలుగుదేశం పట్ల తనకున్న అభిమానం ఇప్పటినుండి కాదని ఎన్నో ఏళ్ల నుండి తెలుగు దేశం పార్టీ సభ్యుడిగాని ఉన్నానని చురుగ్గా తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొంటానని తెలియజేశారు అలాగే ఏర్పాటుచేసిన అల్పాహారాన్ని దగ్గరుండి బొజ్జల రిషితా రెడ్డి చేతుల మీదుగా గ్రామంలోని అభిమానులకు ప్రజలకు వడ్డించడం అందరం గొప్ప వరముగా భావిస్తున్నామన్నారు.

## కాంగ్రెస్ నగర మైనార్టీ అధ్యక్షులుగా ముబారక్ భాష షేక్



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**తిరుపతి నగర మైనారిటీ అధ్యక్షులుగా ముబారక్ భాషా షేక్ నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయనకు తిరుపతి కాంగ్రెస్ అధ్యక్షులు యార్లపల్లి చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. గత కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేసినందుకు గుర్తించి ముబారక్ భాషా షేక్ ను తిరుపతి నగర మైనార్టీ అధ్యక్షులుగా నియమించారు. ఈ సందర్భంగా ముబారక్ భాషా మాట్లాడుతూ నాకు ఈ అవకాశం ఇచ్చిన మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ చింతామోహన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు యార్లపల్లి గోపి, రాష్ట్ర మైనార్టీ అధ్యక్షులు దాదా గాంధీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు పటేల్ అబ్దుల్ మజీద్ కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారం రావడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ భాను ప్రకాష్, ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు షేక్ జావేద్, నగర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, అధికార ప్రతినిధి కలికిరి నరేష్ పాల్గొన్నారు.

## కలిగిరి కొండపై పశువులకు పశుగ్రాస వితరణ



**పెనుమూరు, మేజర్‌న్యూస్:**కలిగిరి కొండపై వెలసిన శ్రీదేవి భూదేవి సమేత కలిగిరి వెంకటేశ్వర స్వామి పశువులకు దాతలు పశు గ్రాసం వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. మంగళవారం కలిగిరి కొండ పై ఉన్న స్వామివారి గోవులకు పెనుమూరుకు గ్రామానికి చెందిన బంగారు దుకాణం వ్యాపారి జితేంద్ర పటేల్ కుటుంబీకులు, రాజంపేట కు చెందిన సుదర్శన్ దాతలు పశువులకు పశుగ్రాస గడ్డిని వితరణగా కొండపై తరలించారు. అనంతరం ఆలయ నిర్వహకులు దాతలకు స్వామివారి దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. వెంకన్న గోవులకు పశుగ్రాసం లేక అలమటిస్తూ ఉండడం తమ వంతు సహకారం అందించడం జరిగిందన్నారు. అదేవిధంగా దాతలు ముందుకు ముందుకొచ్చి స్వామివారి పశువులకు పశుగ్రాసాన్ని అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు స్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు



**తిరుమల, మేజర్‌న్యూస్**:తిరుమల శ్రీవారిని పలువురు ప్రము ఖులు దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం విఐపీ విరామ సమయంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమత్త రావు., ఎ మ్మెల్సీ మహేందర్ రెడ్డి., మల్కాజ్ గిరి ఎంపీ అభ్యర్థి సునీత దేవేందర్ రెడ్డిలు స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించు కున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపం డితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆల యం వెలుపల మైనంపల్లి హనుమంత రావు మీడియాతో మా ట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలు అభువృద్ధి పథంలో ము ందుకు వెళ్లా లని కోరుకున్నట్లు తెలిపారు. శ్రీవారి ఆశీస్సులతో మైనంపల్లి రోహిత్ మెదక్ ఎమ్మెల్యేగా గెలుపొందారని తెలిపారు. సునీత మహేందర్ రెడ్డి మల్కాజ్ గిరి ఎంపీ అభ్యర్థిగా పోటి చేస్తు న్నారని అన్నారు. మా చెల్లెల్ని సైతం ప్రజలు ఆదరించి గెలిపించాలని శ్రీవారిని ప్రార్థించానని అన్నారు.

# వైసీపీకి కొమ్ము కాస్తే బదిలీ వేటుకాయం

### జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి అరణి శ్రీనివాసులు



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ...**ఎన్నికల కోడ్ అమలులో ఉన్నా కొందరు అధికారులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని తెలుగుదేశం...బిజెపి బలపరుస్తున్న జనసేన తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు ఆరోపించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే యధేచ్ఛగా ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆయన ఆవేదనవ్యక్తం చేశారు. అయితే ఎన్నికల సంఘం నిష్పక్షపాతంగా వ్యవహరిస్తుండటంతో తిరుపతి జిల్లా కలెక్టర్ లక్ష్మీ శ బదిలి వేటు పడిందని ఆయన అన్నారు. స్థానిక సప్తగిరినగర్ లోని కమ్మ అభ్యుదయ సంక్షేమ సంఘం కార్యాలయంలో 35, 42, 43, 44 వార్డుల తెలుగుదేశం పార్టీ క్లస్టర్ సమావేశం జరిగింది. ఈ సమావేశంకు తెలుగుదేశం....బిజేపి బలపరుస్తున్న జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీవాసులు ముఖ్యఅథిగా పాల్గొని మాట్లాడుతూ తిరుపతి పార్లమెంట్ కు బిజేపి తిరుపతి ఎమ్మెల్యే కి జనసేన పోటీ చేస్తున్నాయని చెప్పారు. తెలుగుదేశం శ్రేణులు ఎమ్మెల్యేకి గాజు గ్లాసు గుర్తుకు....పార్లమెంట్ కు కమలం గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయమని, పవన్ కళ్యాణ్ కీలకంగా వ్యవహరిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కొంత మంది అధికారులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి పూర్తి అను కూలంగా వ్యవహరిస్తున్నారని ఆరణి శ్రీనివాస్ ఆరోపించారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘునలను వెనుక వేసుకు రావడంతోనే తిరుపతి జిల్లా కలెక్టర్ లక్ష్మీ శ ఎన్నికల సంఘం వేటు వేసిందని ఆయన చెప్పారు. వైసిపికి కొమ్మె కాస్తున్న అధికారులు ఇకనైనా తమ తీరు మార్చుకోకుంటే ఎన్నికల సంఘం వేటు వేయడం ఖాయమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు నర్శింహా యాదవ్, క్లస్టర్ ఇన్చార్జ్ ఆర్ సి మునికృష్ణ, సురేంద్ర నాయుడు, మహేష్ యాదవ్, ఆర్పీ శ్రీనివాసులు, జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, ఆరణి జగన్, జనసేన జిల్లా కార్యదర్శి ఆనంద్, చేజర్ల మనోహర్ ఆచారి, సుబ్బు యాదవ్ టిడిపి పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటు హక్కు వినియోగం పై అవగాహన ర్యాలీ.



**నాయుడుపేట మేజర్ న్యూస్:** నాయుడుపేట పట్టణంలో మంగళవారం సూళ్లూరుపేట రెవిన్యూ డివిజనల్ అధికారి ఆధ్వర్యంలో స్వీప్ కార్యక్రమంలో భాగంగా నాయుడుపేట టౌన్ లోని గడియారం స్థంభం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి ఓటర్లకు ఓటు పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రసంగించిన వక్తలు రాబో ఎన్నికలలో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని మరియు 18 సంవత్సరముల నిండిన యువత ఓటు హక్కు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి, సూళ్లూరుపేట నియోజకవర్గ తహశీల్దార్లు, నాయుడుపేట మున్సిపల్ కమిషనర్, ఎంపీడీఓ, ఓజిలి, నాయుడుపేట, పెళ్లకూరు వారు నాయుడుపేట సీఐ, ఎస్సై, రెవెన్యూ, మున్సిపల్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణారెడ్డి వైసీపీలో చేరిక



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు మున్సిపాలిటీ పరిధిలోని 26వ వార్డుకు చెందిన కృష్ణా రెడ్డి సీఎం జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పధకాలకు ఆకర్షణతులై పార్టీ చేపట్టిన అభివృద్ధి పనుల పట్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనకు పలమనేరు ఎమ్మెల్యే డాక్టర్ వెంకటే గౌడ వైయస్సార్సీపి మాజీ కోఆర్డినేటర్ రాకేష్ రెడ్డి, ఆధ్వర్యంలో వారికి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం గౌరవం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలమనేరు నియోజకవర్గ వైయస్ ఆర్‌సీపీ మాజీ కోఆర్డినేటర్ రాకేష్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ పవిత్ర మురళీకృష్ణ,మాజీ ఏఎంసి చైర్మన్ ప్రహల్లాద, క్యూ డి ఎస్ రాజేష్, హరీష్, ప్రసాద్ రెడ్డి, బాలాజీ, మహేష్, శ్రీధర్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు వెంటనే పింఛన్లు అందించాలి



**పలమనేరు, మేజర్‌న్యూస్:** మున్సిపల్ పరిధిలో ఉన్న పేద ప్రజలకు వెంటనే పింఛన్ల పంపిణీని చేపట్టి లబ్ధిదారులందరికీ న్యాయం జరిగేలా చూడాలని కోరుతూ పలమనేరు పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు మున్సిపల్ మేనేజర్‌కు వినతి పత్రాన్ని అందించారు. పింఛన్ల పంపిణీ ఆలస్యానికి జగన్మోహన్ రెడ్డి ఖజానాను ఖాళీ చేయడమేనని అవాస్తవాలతో ప్రతిపక్షంపై బురద జల్లుతున్నారని ఈ సందర్భంగా టిడిపి నాయకులు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఆర్.వి బాలాజీ , నాగరాజా, గిరి, సుబ్రహ్మణ్యం గౌడు,బి ఆర్ సి కుమార్, సుబ్బ నాగయ్య, వీరప్ప, మురళీకృష్ణ యాదవ్, రమేష్, సుధాకర్, లోకేష్, శ్రీధర్, భాస్కర్ యాదవ్, రవి, పర్వీన్, మురళీకృష్ణ, భాస్కర్ యాదవ్, నదీమ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ మద్దతు వైయస్సార్సీపీకే

**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** రాజకీయంగా టిడిపి. జనసేన. బిజెపి పార్టీలు ఎమ్మార్పీఎస్ కు తీవ్ర అన్యాయం చేస్తున్నాయని. ఈ సార్వతకు ఎన్నికలలో వైఎస్ఆర్ సీపీకే తన మద్దతుని ప్రకటిస్తున్నామని నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదూరు రత్నం పేర్కొన్నారు గూడూరు పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శింగనమల నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆంజనేయులు చదువులేని వాడని టిప్పర్ డ్రైవర్ అని అతను ఏం చేయగలడు అని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఇటీవల ఎన్నికల బహిరంగ సభలో దూర్భాషలాడినాడని. దానిని నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ మరియు మన ఎమ్మార్పీఎస్ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. అలాగే ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు మంచి చేసినటువంటి. వైఎస్ఆర్సిపి పార్టీకే మా మద్దతు ఉంటుందని ప్రకటించారు .గత 30 సంవత్సరాలుగా మాదిగలను మంద కృష్ణ మాదిగ తాకట్టు పెట్టాడని అతని స్వలాభం కోసం తెలుగుదేశం బిజెపి జనసేన కూటమికి మద్దతు తెలియజేశారని. ఆ మద్దతును వ్యతిరేకిస్తూ గత నెల 30వ తేదీన 25 మాదిగ సంఘాల ఆధ్వర్యంలో అడ్డుకుపోతున్నామని తెలిసి మందకృష్ణ మాదిగ తోక ముడిచి సభను రద్దు చేసుకోని పారిపోయాడాని అన్నారు. మాకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తున్న వైఎస్ఆర్ సీపీకే మా మద్దతు ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆధూరు రత్నం, మన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసులు, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ తిరుపతి అధ్యక్షులు గోవింద శంకరయ్య, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నెల్లూరు జిల్లా అధ్యక్షులు ఆలూరు దామోదర్, ఇతర నాయకులు రమణ రావు, సునీత ఏడుకొండలు, పృథ్వి, సుందరం, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# పేద బ్రాహ్మణులకు రాయితీ వైద్యానికి ఒప్పందం



**బంగారుపాలెం మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని మొగిలి బ్రాహ్మణులకు ఆరోగ్య నిమిత్తం పేదరికం తో ఉండి ఆర్ధికభారం తో అల్లాడుతున్న బ్రాహ్మణుల కోసం బ్రాహ్మణ సంక్షేమ వేదిక రెండు తెలుగు రాష్ట్రాలలో అనేక వందల హాస్పిటల్స్, డయాగ్నొస్టిక్ సెంటర్స్ లతో ఒప్పందం చేసుకొని ఎన్నో వేలమంది బ్రాహ్మణులకు రాయితీలతో కూడిన ఆరోగ్య సేవలను అందిస్తున్నది. ఈ ఒప్పందం ప్రకారం బ్రాహ్మణులు ఆరోగ్య పరీక్షలకు కానీ, ఇంపేషెంట్ గా అడ్మిట్ అయినప్పుడు కాని, ఆయా హాస్పిటల్స్ లో రాయితీలు అందుకొని పూర్తి ఆరోగ్యవంతంగా ఉండటానికి బ్రాహ్మణ సంక్షేమ వేదిక కృషి చేస్తున్నది. అందులో భాగంగా ఈ రోజు బ్రాహ్మణ సంక్షేమ వేదిక తిరుపతి పట్టణం లో ఉన్న కార్పొరేట్ హాస్పిటల్స్ రష్ హాస్పిటల్స్, శుభోదయ హాస్పిటల్స్ ,మేడిగో హాస్పిటల్స్, అమర హాస్పిటల్స్, భావన హాస్పిటల్స్ తో రాయితీలతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ప్రకారం రెండు తెలుగు రాష్ట్రాలలో నివసిస్తున్న బ్రాహ్మణులు ఎవ్వరైనా అనారోగ్యానికి గురైనప్పుడు ఈ హాస్పిటల్స్ లలో మన సమాఖ్య లెటర్ / ఐడి కార్డు చూపించి తక్కువ ఖర్చు తో ఆరోగ్య సేవలను అందుకోవచ్చును. ఈ ఒప్పంద పత్రాన్ని అందించిన స్ యూ ఐ టీ స్ కేర్ ఇండియా పి .ల్ టీ డి యాజమాన్యం వారికి బ్రాహ్మణ సంక్షేమ వేదిక హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేస్తున్నది. తద్వారా ఈ సేవలు పేద బ్రాహ్మణులు మధ్యతరగతి బ్రాహ్మణులకు ఆర్ధిక భారం తగ్గించే విధంగా తగిన ప్రయత్నం జరుగుతున్నది. ఈ ఒప్పంద పత్రాల కోసం తీవ్రంగా కృషి చేసిన బ్రాహ్మణ సంక్షేమ వేదిక సభ్యులు పాణ్యం శ్రీనివాస శర్మ కి, నిభాపూడి ఉదయ్ కుమార్ హాస్పిటల్స్ యజమానయానికి ధన్యవాదాలు తెలియచేశారు.

# జనసేన పార్టీలో చేరిన నాయీ బ్రాహ్మణ సంఘం నేతలు



**తిరుపతి రెవెన్యూ మేజర్ న్యూస్ :** జనసేన పార్టీలో నగర నాయి బ్రాహ్మణ సంఘం నేతలు నాయి బ్రాహ్మణ సోదరులు పెద్ద సంఖ్యలో చేరారు. స్థానిక హోటల్ ల మంగళవారం జరిగిన నగర నాయి బ్రాహ్మణ ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఉమ్మడి జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరని శ్రీనివాసులు హాజరై మాట్లాడారు. నాయి బ్రాహ్మణుల సమస్యలను పరిష్కరించడంలో ముందు ఉంటానని చెప్పారు. కమ్యూనిటీ హాల్ తో పాటు తిరుమల కళ్యాణకట్ట లో పనిచేస్తున్న నాయి బ్రాహ్మణ లను పర్మినెంట్ చేయడంతో పాటు నాయి బ్రాహ్మణులను రాజకీయంగా తీసుకొని వస్తామని చెప్పారు. అంతే కాకుండా పవన్ కళ్యాణ్ తో మాట్లాడి నాయి బ్రాహ్మణుల సమస్యలను ఒక్కొక్కటే పరిష్కరిస్తామన్నారు. అనంతరం నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల పాటి బుజ్జి బాబు నగర అధ్యక్షులు సిబ్యాల సుధాకర్ మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ సోదరుల సంఘం కష్టనష్టాలను తెలుసుకొని వారి అభివృద్ధికి సమస్యల పరిష్కారానికి ఆరని శ్రీనివాసులు పనిచేస్తామని చెప్పడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అలాంటి వ్యక్తిని మనం గుర్తించి మద్దతు ప్రకటించడం తోపాటు ఆయన గెలుపుకు కృషి చేయాలని నాయి బ్రాహ్మణ సంఘం నేతలకు సభ్యులకు నాయి బ్రాహ్మణ సంఘం సోదరులకు కుటుంబ సభ్యులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పార్టీ నేతలు డాక్టర్ బొత్ హరిప్రసాద్ కొర్లగుంట మధు నాయి బ్రాహ్మణ సంఘం నేతలు అవిలాల మునికృష్ణయ్య దాము తాతారావు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాదిగలను దగా చేస్తున్న మోదీ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** అధికారంలోకి వస్తే వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తానని 2014లో తిరుపతి వెంకన్న సాక్షిగా హామీ దాన్ని అమలు చేయకుండా మోదీ ప్రభుత్వం దగా చేసిందని ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు ఉలో వాలిని బ్రహ్మయ్య మాదిగ ధ్వజమెత్తారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్గీకరణ చేపడతానని హామీ ఇచ్చి మేనిఫెస్టోలో పెట్టి పూర్తిగా విస్మరించి మోసం చేసిన మానువాద ఎన్డీఏ కూటమికి మందకృష్ణ నూదిగ మద్దతివ్వడం సిగ్గుచేటన్నారు. 2014 నుంచి 2024 వరకు అధికారంలో ఉన్న ఎన్డీయే ప్రతిపక్షాలు, విపక్షాల అభ్యంతరాలు తెలిపినా అసాధ్యమైన చాలా బిల్లులను సైతం పార్లమెంట్ లో ప్రవేశపెట్టి ఆమోదం చేసుకొని అమలు చేసుకున్న చరిత్ర ఎన్డీఏదే అన్నారు. దేశంతో అత్యంత కష్టతరమైన ఆర్టికల్ 370ను రద్దు చేసి సుప్రీం కోర్టులో అనేక కేసులు పెండింగ్లోనున్నా లెక్క చేయకుండా తమ ఆధిపత్యాన్ని చూపించింది. బీజేపీ ప్రభుత్వం కాదనా అని ప్రశ్నించారు. ప్రతిపక్షాలు, విపక్షాలు మద్దతి ఇచ్చినా, అర్థరూపాయి ఖర్చు కాని ఎస్సీ వర్గీకరణ బిల్లును మాత్రం పార్లమెంట్లో ప్రవేశపెట్టకుండా సుప్రీం కోర్టు సాకు కుట్రతో మాదిగల్ని నట్టేట ముంచిన మోసపూరిత ప్రభుత్వం మోడీ ప్రభుత్వ మని విమర్శించారు. అడుగడుగునా మాదిగల్ని దగా చేసి మోసం చేసిన ఎన్డీఏ కూటమికి, మాదిగల్ని నయ వంచనకు గురి చేసిన చంద్రబాబుకు మద్దతివ్వడం. వెనుక కుదుర్చుకున్న చీకటి ఒప్పందం ఏమిటో మందకృష్ణ మాదిగ మాదిగ జాతికి చెప్పాలని ఆయన సూటిగా ప్రశ్నించారు. తమ అధికారం కోసం మాదిగల్ని మోనం దగా చేసిన మోదీ ప్రభుత్వానికి, చంద్రబాబుకు రానున్న ఎన్నికల్లో మాదిగల గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఇచ్చిన మాట నెరవేర్చే పార్టీకి మాదిగల మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎంఆర్పీఎస్ నేతలు మణికంఠరాజు, నాగయ్య మాదిగ, జానకిరామ్, సుకుమార్, గంగాధరం, శంకర్, నరేష్, మురళి, బాబు, సుబ్బారావు, పార్థసారథి, మొగిలయ్య, హేమంత్ పాల్గొన్నారు.

# వైసీపీ నుంచి టీడీపీలోకి వలసల పర్వం

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు నగరం లోని స్థానిక 28 దిసైజిన్ కు చెందిన లోకేష్ అధ్వర్యంలో 50 కుటుంబాలు మంగళవారం స్థానిక బీవీ రెడ్డి కాలనీ నందు జిజేయం నివాసంలో వైసిపి పార్టీని వీడి టీడీపీ జన సేన బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి గురజాల జగన్మోహన్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరాచక ప్రభుత్వానికి స్వస్తి పలకాలని అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని ముందుకు నడిపే ఉమ్మడి పార్టీల అభ్యర్థిని గెలిపించాలని ఉద్దేశంతోనే తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. ఈ చేరికలో వల్లియమ్మ,శ్రీ రంగ, చాందినీ, మీన, మంజుల, చిన్నియమ్మ,శాంతి, చిట్టి, అందలమ్మ, బుజ్జి, అమ్మరమ్మ, భాగ్యలక్ష్మి, వెంకటమ్మ, రూపవతి, తదితరులు ఉన్నారు.





## ప్రాంగణ నియామకాల్లో సెవెన్ హిల్స్ ఫార్మశీ కళాశాల విద్యార్థులకు ఉద్యోగాలు

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** వెంకట్రామాపురం సమీపంలోని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో మంగళవారం నిర్వహించిన ప్రాంగణ నియామకాల్లో 93 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.యం. నిరంజన్ బాబు తెలిపారు. అపోలో ఫార్మసీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ నియామక ప్రక్రియ జరిపిందని తెలిపారు. అపోలో ఫార్మసీ సంస్థ ప్రతినిధులు దుర్గాప్రసాద్, జగదీశ్ ఆధ్వర్యంలో జరిగిన నియామకాల్లో విద్యార్థులకు వాత, మౌఖిక పరీక్షలు నిర్వహించి విద్యార్థులను ఎంపిక చేసుకున్నారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు ప్రతిభ ఆధారంగాం 2.4 రుపాయలు వార్షిక వేతనంగా లభిస్తుందని సిర్వాహకులు తెలియచేసారు. ఈ ప్రాంగణ నియామకాలలో వివిధ కళాశాలలకు చెందిన సుమారు 120 మంది పాల్గొన్నారని ప్రిన్సిపాల్ తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ యం. సుమలత అభినందించారు. కోర్సు పూర్తమ్యలోపు విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికవ్వడం తమ కళాశాలకు గర్వకారణమని తెలిపారు.

## చంద్రగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రెండోసారి కనుపర్తి శ్రీనివాసులు

**చంద్రగిరి మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రెండోసారి కనుపర్తి శ్రీనివాసులు బరిలో నిలిచారు. ఇదే పార్టీకి చెందిన కడప జిల్లా రైల్వే కోడూరు మాజీ ఎమ్మెల్యే గంటి శ్రీరాముడికి ఆయన అల్లుడు మాజీ ఎమ్మెల్యే జీవీ ప్రసాద్ కి బాబు కూడా

పేరు: కనుపర్తి శ్రీనివాసులు అలియాస్ కే పి ఎస్ వాసు

స్వస్థలం: అనుంపల్లి, చిట్వేలు మండలం

సామాజిక వర్గం: బలిజ

పుట్టిన తేదీ: 01.02.1955

చదువు: ఇంటర్మీడియట్

కుటుంబం: భార్య ప్రమీల కుమారుడు బాల కిషోర్

కుమార్తె సాయిచంద్రిక

రాజకీయ నేపథ్యం

కెపిఎస్ వాసు సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ లో ఉన్నారు. విద్యార్థి నాయకుడిగా ప్రస్థానాన్ని ప్రారంభించారు. 1983 నుంచి 89 వరకు యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 1989 నుంచి 1994 వరకు డిసిసి సభ్యులుగా, 1992 నుంచి 1994 వరకు చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధి కమిటీ సభ్యులుగా పనిచేశారు. 1996లో కాంగ్రెస్ తరపున చిత్తూరు పార్లమెంట్ ప్రచార కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. 2006లో కడప జిల్లా చెర్లోపల్లి సర్పంచ్ గా సేవలందించారు. 2019లో కాంగ్రెస్ పార్టీ చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా తొలిసారిగా బరిలోకి దిగారు. అప్పటినుంచి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిగా పనిచేస్తూ ప్రస్తుతం రెండోసారి ఎన్నికల బరిలోకి దిగారు.



## నారా లోకేష్‌ను కలిసిన డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం

**తిరుపతి రెవెన్యూ మేజర్ న్యూస్ :** విజయవాడలోని నారా లోకేష్ ఇంటిలో ఆయనను డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం కలవడం జరిగింది. తిరుపతిలో జరిగే ప్రస్తుత పరిస్థితులను నారా లోకేష్ కి వివరించి భవిష్యత్తు ప్రణాళికలో ఎలా పనిచేయాలో ఆయన కార్యాచరణను అనుకరించి సలహాలు సూచనలు తీసుకోవడం జరిగింది. తిరుపతిలో కూటమి అభ్యర్థి గెలుపు కోసం పనిచేసే ప్రతి తెలుగుదేశం కార్యకర్తను, నాయకుడిని గుర్తించి గౌరవిస్తానని నారా లోకేష్ తెలియపరిచారు. మనం కూటమికి ఇచ్చిన అసెంబ్లీ వర్గాల్లో వారికి మనస్ఫూర్తిగా పనిచేసే సహకరిస్తే వారు మనకు 144 స్థానాల్లో మద్దతు తెలుపుతారు. తనకు పని చేసే కార్యకర్తలు ఎవరో రిపోర్టుల ద్వారా తెలుస్తుందని కాబట్టి ప్రతి ఒక్కరూ తిరుపతిలో జంగాలపల్లి శ్రీనివాస్ గెలుపునకు మెజారిటీ వచ్చే విధంగా సహకరించి గెలుచుకొని రావాలని ఆదేశించారు.

